నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
01 జులై
2024
పేజీలు 8

అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్




# తూనికలు కొలతలశాఖకు కోకొల్లలుగా తూట్లు

- పెట్రేగిపోతున్న చట్టం ఉల్లంఘనలు
- నామమాత్రంగా కేసులు నమోదు
- ఫిర్యాదుదారుల గోప్యత లీక్
- తెలుగులో తొలి ఈ బుక్ విడుదల

చట్టం ఎంతో బలంగా ఉన్నప్పటికీ దాన్ని అమలు చేసే అధికారులు బాధ్యతారహిత్యంగా వ్యవహరించటం వలన దానికి. తూట్లు పడుతున్నాయి. ఈ పరిస్థితి నేడు తూనికలు కొలతల శాఖలో ఏర్పడింది. ఈ చట్టానికి అవినీతి మరకలు అంటుకుంటున్నా అధికారులు మాత్రం పట్టీ పట్టనట్లువ్యవహరిస్తున్నారు. నిత్యావసర వస్తువుల తూకాల్లో ఏడా పెడ మోసాలుజరుగుతున్నాయి. నామమాత్రంగా కేసులు నమోదు చేసి వదిలేస్తున్నారు. సిబ్బంది కొరతను బూచిగా చూపి మోసం చేసే వ్యాపారుల వద్ద కాసులు దండుకొని దర్జాగా జేబులు నింపుకుంటున్నారు. వ్యాపారులపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే గోప్యత పాటించాల్సిన అధికారులు ఆ వివరాలను బయటపెడుతున్నారు. దీనివల్ల వ్యాపారుల మోసాలను వెల్లడించాలంటేనే వినియోగదారులు భయపడిపోతున్నారు. ఎవరైనా అధికారి నిక్కచ్చిగా వ్యవహరిస్తే వారిని బదిలీ చేయించడం లేదంటే సస్పెండ్ చేయడం జరుగుతోంది. ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.....,

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మనం ప్రతినిత్యం ఎన్నో రకాల వస్తువులను మార్కెట్లో కొనుగోలు చేస్తూ ఉంటాం. తూకం , కొలతలు ఏవైనా కావచ్చు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో తూనికలు, కొలతలు కొంతమంది వ్యాపారులు వినియోగదారులను దగా ఆ శాఖ అధికారులు మాత్రం పట్టీ పట్టణట్లు వ్యవహరిస్తున్నారు తూనిక లేదా కొలత విషయంలో ఏ విధమైన మోసానికి గురి కాకుండా నాణ్యమైన వస్తువులను పొందేహక్కు వినియోగదారులకు ఉంది. ఇది వినియోగదారుల ప్రాథమిక హక్కు కూడా. కానీ ఇలాంటి ప్రాథమిక హక్కుకు తూట్లు పొడుస్తూ కొంతమంది వ్యాపారులు కొలతల్లో, తూకాల్లో దగాకు పాల్పడుతున్నారు. సక్రమమైన కొలతలు, తూకం పొందే హక్కును సాధించుకోవడం ప్రస్తుతం వినియోగదారులకు తలకు మించిన భారంల పరిణమించింది. . పలు రకాల వస్తువులు కొనుగోలు చేసే విషయంలో విపణి వీధిలో వినియోగదారులు ఎన్నో రకాలుగా మోసాలకు గురవుతూనే ఉన్నారు. వస్తువులపై ముద్రించిన ధర కంటే ఎక్కువ ధరను వ్యాపారులు వసూలు చేస్తూనే ఉన్నారు. కిలో అని కళ్ళ ముందే తూచి ఇచ్చిన కందిపప్పు వాస్తవానికి ఎనిమిది వందల గ్రాములే ఉంటున్నాయి.. పాలు లేదా నూనె వంటి ద్రవాల కొలత విషయంలోనూ తరుగు సర్వసాధారణంగా ఉంటోంది. దీన్ని మనం అరికట్టలేని పరిస్థితికి వచ్చాం. లక్షలాది రూపాయల జీతాలు పుచ్చుకుంటున్న ఆ శాఖ అధికారులు మాత్రం నిన్న కుండి గుంటూరు జిల్లాలో తూనికలు కొలతల్లో పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నాయి. ఉదాహరణకు హైదరాబాదులో ఆటోవాలా మీటరు మీద పది రూపాయాలు ఎక్కువ అడిగే సంగతి అలా ఉంచి ఒకే దూరానికి ఒక్కో మీటరు ఒక్కొక్క రీతిన తిరుగుతూ ఉంటుంది. ఇక గుంటూరు జిల్లాలోపెట్రోలు బంకుల్లో ఆపరేటర్ల హస్తలాఘవం వల్ల వాహనదారులు ఎంతో కొంత నష్టపోక తప్పటం లేదు. దీనిపై ఫిర్యాదులు చేసినా పట్టించుకునే నాథుడే లేదు. ఎందుకంటే పెట్రోల్ బంక్ లు నిర్వహించే కొంతమంది యాజమాన్యం తలుచుకుంటే తూనికలు కొలతలు శాఖ అధికారులు సస్పెండ్ కావటం లేదా ట్రాన్స్ఫర్ కాగితం పుచ్చుకొని వెళ్లిపోవాల్సిందే. ఒక విధంగా చెప్పాలంటే వీరిపై కూడా రాజకీయ పెత్తనం పనిచేస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పరిస్థితి గుంటూరు జిల్లాలో ఎక్కువగా ఉన్నట్లు ఆరోపణలు

మిగతా 3లో..

# నకిలీ విత్తనాలు, పురుగు మందులను అరికట్టండి

- వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించిన కేంద్ర మంత్రి పెమ్మసాని
- శిక్షలు కఠినంగా ఉండాలి
- వ్యవసాయ చట్టాలను ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయండి
- రైతులకు అండగా ఉండాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖపై ఉంది



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో నకిలీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల తయారీ, అమ్మకాలను అరికట్టేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించటంతో పాటు నిబంధనలను ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ లో వ్యవసాయశాఖ , అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులతో కలసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 80 శాతం మంది జీవనోపాధికి అధారమైన వ్యవసాయం లో అన్నిరకాల ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతోను, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేక, సకాలంలో వర్షాలు లేక రైతులు నష్టపోతున్నారన్నారు. వర్షాలు వంటి వాతవరణంకు సంబంధించిన అంశాలు మినహా ఇతర అంశాలను పూర్తిగా మార్పులు చేసి రైతులకు వ్యవసాయం లాభదాయకంగా ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించటం జరిగిందన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాల వద్ద ప్రభుత్వ నిబంధనలు ప్రకారం బోర్డులు ఏర్పాటు చేసి స్టాక్, ధరలు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందని, డిమాండ్ ఎక్కువుగా ఉన్న విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించకుండా పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయంలో రైతులకు మేలు చేసేల ప్రవేశపెట్టిన నిబంధనలను తిరిగి అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించటం జరిగిందన్నారు. జిల్లాలోను, గుంటూరు పరిసర ప్రాంతాల్లోను నకిలీ, నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు, తయారు, విక్రయం చేస్తున్న వ్యాపార సంస్థలపై

మిగతా 3లో..

# వైకాపా ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల డీఎస్సీ ప్రకటన రద్దు

## నేడు డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మెగా డీఎస్సీతో పాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించేందుకు కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జులై 1న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో.. గత ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల డీఎస్సీ ప్రకటనను రద్దు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లో 6,100 టీచర్ పోస్టులు మాత్రమే ఉన్నాయి. తాజాగా కూటమి ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించిన టెట్‌లో అర్హత సాధించని వారు, ఈ టెట్ ప్రకటన తర్వాత బీఈడీ, డీఈడీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నందున మెగా డీఎస్సీతోపాటు టెట్ కూడా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. టెట్, మెగా డీఎస్సీకి ఒకేసారి కొంచెం తేదీల మార్పుతో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మొదట టెట్ నిర్వహిస్తారు. ఆ తర్వాత డీఎస్సీకి సన్నద్ధమయ్యేందుకు 30 రోజులు సమయం ఇవ్వాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. అనంతరం డీఎస్సీ పరీక్ష ఉంటుంది. జులై 1న మెగా డీఎస్సీ, టెట్‌కు ప్రకటనలు ఇచ్చేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేశారు. గత డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు రుసుములు చెల్లించాల్సిన అవసరం ఉండదు. కానీ, కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన మండల భాజపా నాయకులు



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** మన ప్రధానమంత్రి మన్ కీ బాత్ సందర్భంగా ఫిరంగిపురం మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు విశ్వనాధుని హరిప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది భారత ప్రధానమంత్రి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని 2047 నాటికి పూర్తి అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా తయారవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రావూరు నారాయణరావు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొర్రెపాడు చంద్రశేఖర్ గారు జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ రెడ్డి గారు నేరెళ్ల శ్రీనివాసరావు గారు జుజ్జూరు కోటేశ్వరావు గారు మాజేటి వెంకటేశ్వరరావు గారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి రూరల్ పరిధిలోని గుర్తుతెలియని మృతదేహాన్ని రూరల్ పోలీసులు గుర్తించారు. రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి మంగళగిరి మండల రూరల్ ప్రాంతమైన చిన్నకాకాని గ్రామంలోని హాయ్ ల్యాండ్ సమీపంలో గోడౌను పక్కన పాత నివాస గృహం పైన గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు ఆదివారం గుర్తించారు.ఈ గుర్తు తెలియని మృతదేహంపై టీ షర్టు ధరించి, సుమారు 50 నుంచి 55 సంవత్సరాలు వయస్సు ఉంటుందని, రూరల్ పోలీసులు తెలిపారు. ఈ గుర్తు తెలియని మృతదేహానికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలిపినచో రూరల్ పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని రూరల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రూరల్ ఎస్సై జె క్రాంతి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అసిస్టెంట్ మేనేజర్ రాధిక కు సత్కారం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్ నందు అసిస్టెంట్ మేనేజర్ గా పని చేయనున్న టి రాధిక పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆమె 40 సంవత్సరాలుగా బ్యాంకు ద్వారా ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసినారు. జొన్నగడ్డ గ్రామ మాజీ ఉపసర్పంచ్ వంగా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో రాధిక దంపతులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## శిల-శిల్పం-నువ్వే పుస్తక ఆవిష్కరణ



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గుళ్ళపల్లి సుబ్బారావు సేవాసంస్థ 15వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం పెద్ది సాంబశివరావు రచించిన శిల-శిల్పం నువ్వే, వైద్య నిఘంటువు పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు డాక్టర్ యర్రా నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అర్ధలపూడి సృజన్‌కుమార్ శిల-శిల్పం నువ్వే, వైద్య నిఘంటువు పుస్తకాలను ఆవిష్కరించారు. అతిథులుగా పూర్వ ఆచార్యులు గోవా యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీహరి మురుగుడు, మొవ్వ మృత్యుంజయరావు, డాక్టర్ చిట్టినేని శివకోటేశ్వరరావు, ఆలయ కమిటి సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, గుళ్ళపల్లి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభానంతరం నాట్యాచార్య డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.

# నేడు పెనుమాకలో సీఎం చంద్రబాబు పెన్షన్ల పంపిణీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** తాడేపల్లి మండలం పెనుమాకలో జులై 1వ తేదీన ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నందున ఇందుకు సంబంధించి ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి , తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ లతో కలసి పరిశీలించారు. సభా స్థలి ప్రాంతంలో వేదిక, గ్యాలరీల నిర్మాణం, బ్యారీకేడ్లు, పార్కింగ్ ప్రదేశాలలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి సూచనలు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ మాట్లాడుతూ పింఛన్ల పంపిణీకి దాదాపు లక్ష 30 వేల మంది వరకు ప్రభుత్వ ఉద్యోగులను నియమించడం జరిగిందని , రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65 లక్షల మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. నూతన ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ భరోసా పించన్లు పెంపుదల చేసి పెన్షన్ తో పాటు మూడు నెలల బకాయిలు కలిపి సోమవారం నుంచి రూ. 7000/- లు రాష్ట్రంలోని సుమారు 65 లక్షల



మందికి పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఆగస్టు మాసం నుండి నాలుగు వేల రూపాయల పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. నిన్నటి వరకు మూడు వేల రూపాయల ఫించన్ తీసుకున్న పెన్షన్ దారులకు నాలుగు వేల రూపాయల పింఛన్ అందించడం పండుగ లాంటిదన్నారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వసుంధరవృత్త తారావళి వ్యాఖ్యాన గ్రంథావిష్కరణ



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజస్వామి కళావేదికపై అజోవిభో కందాళం ఫౌండేషన్, సంస్కృతి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి రచించిన వసుంధరవృత్త తారావళి పద్యకృతి వ్యాఖ్యాన గ్రంధము, ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ రచించిన అంతరిక్ష వృత్తతారావళి పద్య కృతి గ్రంథావిష్కరణ సభ ఆదివారం జరిగింది. సభకు అధ్యక్షత వహించిన తెలుగు విశ్వవిద్యాలయం పూర్వకులపతి ఆచార్య అ నుమాండ్ల భూమయ్య అంతరిక్ష వృత్తతారావళి పద్యకృతిని, సంస్కృతి సంస్థనిర్వాహకులు సర్రాజు బాలచందర్ వసుంధరావృత్త తారావళి వ్యాఖ్యాన గ్రంథాన్ని ఆవిష్కరించి,అంతరిక్ష వృత్తతారావళి పద్యకృతిని అంకితం గా స్వీకరించారు. సభలో సాహితీవేత్తలు డాక్టర్ అద్దంకి శ్రీనివాస్, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం డాక్టర్ వి. నాగరాజ్యలక్ష్మి, నాటక రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు, ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, రంగస్థల సినీనటుడు రచయిత వై.యస్. కృష్ణ శ్వేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

### అధికారులను ఆదేశించిన.ఎమ్మెల్యే నసీర్..

### పలు ప్రాంతాల్లో నసీర్ పర్యటన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు తూర్పు నియోజకవర్గం స్థానిక 15వ వార్డు పొన్నూరు రోడ్డు, జున్ను షాహిద్ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని శివారు ప్రాంతామైన జును షాహిద్ నగర్ ను గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం శాసన సభ్యులు,స్థానిక కార్పొరేటర్ నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు అన్నారు. రాబోవు కాలంలో ఈ ప్రాంతమే కాదు నియోజకవర్గంలో ప్రతి శివారు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నా ఎమ్మెల్యే నసీర్ గారు. జున్ను షాహీద్ నగర్ లోతట్టు ప్రాంతం అవటం వలన రాత్రి కురిసిన వర్షానికి ఈ ప్రాంతం జలమాలమైయింది. ఇప్పటికీ ఇక్కడ ప్రజలు అనేకరకమైన ఇబ్బందులు పడుతున్నారని సైడ్ డ్రైన్స్ లేకపోవడం, రోడ్లు లేకపోవడం వల్ల మురికి నీరు చేరి మురికి కుంటలుగా ఏర్పడి అపరిశుభ్రత పరిస్థితులు కనబడుతున్నాయని నియోజకవర్గంలో ప్రతి ఒక ప్రాంతాన్ని కూడా పరిశీలిస్తూ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వాటిని వెంటనే ఏ విధంగా పరిష్కరించాలని దిశగా ముందుకు సాగుతున్నమన్నారు, రాబోవు రెండు మూడు నెలల్లో ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజల సహకారంతో సైడ్ డ్రమ్స్ రోడ్లు మరమ్మత్తులు నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా స్థానిక జున్ను షాహిద్ నగర్ లో నగరపాలక సంస్థ సానిటరీ సిబ్బంది అలసత్వం వల్ల పందులు వీరవిహారం చేస్తున్నాయని అలాగే నియోజకవర్గంలో పందుల బెడదా ఎక్కడైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తద్వారా తూర్పు నియోజకవర్గంలో ఎక్కడ కూడా పందులు సంచారం లేకుండా నగరపాలక



సంస్థ అధికారులను అప్రమత్తం చేసే కార్యక్రమం చేస్తామన్నారు. అలాగే నియోజకవర్గంలో రోడ్లమీద ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు గాని శానిటరీ పరంగా ఎటువంటివి ఇబ్బందులు అయితే ఉన్నయో అటువంటి సమస్యలను కూడా నా దృష్టికి తీసుకువస్తే నగరపాలక సంస్థ అధికారులను అప్రమత్తం చేసి, ఈ వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. తూర్పు నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాల్లో ప్రతి ఒక్కళ్ళు కూడా మంచినీటిని వేడి చేసుకుని త్రాగాలన్నారు. రాబోవు కాలంలో నియోజకవర్గంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన మీ డివిజన్ లోని స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులకు తెలియపరచవలసిందిగా కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## దాసులకాలనీలో డ్రైనేజీ సమస్య

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు 26వ డివిజన్ అంకిరెడ్డి పాలెం దాసుల కాలనీలో సమస్యలు వెంటాడుతు న్నాయి. ముఖ్యంగా పారిశుద్ధ్యం సమస్య వెంటాడుతుంది. ఎన్ని ప్రభు త్వాలు మారినా ...ఏంత మంది నాయకులు మారినా డ్రైనేజీ కాలవల ని పట్టించుకోని వైనం. ఏళ్ల తరబడి ఎంత మందికి ఎన్ని కంప్లైంట్స్ చేసినా ఏ ఒక్కరు పట్టించుకోవట్లేదు. కాలువల్లో గత కొంతా కాలంగా మురుగు నీరు నిలిచిపోయి. అందులో దోమలు ,పురుగులు చేరి కుట్టడం తో చిన్నారులు విష జ్వరాలబారిన పడుతున్నరు.

# తూనికలు కొలతల శాఖకు కో కొల్లలుగా తూట్లు..!

(మొదటిపేజీ తరువాయి)

వస్తున్నాయి. కేవలం ఏదైనా కొనేటప్పుడే ఇలాంటి తరుగు ఉంటుందనుకొంటే పొరపాటే! రైతులు రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన ధాన్యం, జొన్నలు, మొక్కజొన్నలు, ఇతర రకాల అపరాలు అమ్మేటప్పుడు 70కిలోల బస్తాకు దాదాపు ఆరేడు కిలోలు తూకంలో మోసాల కారణంగా నష్టపోతున్నారు. ఇలా తూనికలు-కొలతల్లో మోసాలవల్ల వినియోగదారులు తాము చెల్లించే డబ్బుకు తగిన విలువైన వస్తువును పొందలేకనష్టపోతున్నారు. ఈ విషయంలో వినియోగదారుల రక్షణ కోసం ప్రవేశ పెట్టినదే తూనికలు-కొలతల చట్టం. ఈ చట్టం నేడు సక్రమంగా పని చేయలేక చతికిల పడుతోంది. చట్టం గట్టిగా ఉన్నా దీని బాధ్యత చూడాల్సిన అధికారుల నిర్లక్ష్య వైఖరితో చట్టం ఆశయాలు నీరుగారి పోతున్నాయి.గతంలో తూనికలు-కొలతలు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రీతిగా ఉండేవి. కొలతలకు ఒక ప్రాంతంలో మానికను ఉపయోగిస్తే మరొక ప్రాంతంలో 'శేరు'నుఉపయోగించేవారు.అలాగేతూనికలు-కొలతలకు సంబంధించి మూర, సోల, గిద్ద, వీశె, సవాశేరు ఇలా వేర్వేరు కొలతలు ఉండేవి.. దీనివల్లవినియోగదారుల్లో వస్తువు పరిమాణం, విలువ విషయంలో కొంత అయోమయం ఉండేది. అయితేస్వాతంత్ర్యానంతరం దేశమంతటా ఒకే విధమైనతూనికలు-కొలతలను ఉపయోగించేలా నిర్ణీత ప్రమాణాలను రూపొందించటం జరిగింది. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రమాణాలను సక్రమంగా అమలు చేయడం లేదనే ఆరోపణలువస్తున్నాయి.1976వ సంవత్సరంలో స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ యాక్ట్‌ను ప్రవేశపెట్టారు. ప్యాక్ చేసి అమ్మే వస్తువులకు సంబంధించి స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ (ప్యాకేజ్డ్ కామొడిటీస్) రూల్స్‌ను రూపొందించారు. దేశవ్యాప్తంగా ఈ చట్టాన్ని ఒకే విధంగా అమలు చేసేందుకు వీలుగా 1985లో స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యాక్ట్‌ను ప్రవేశపెట్టారు. కానీ దీని ప్రమాణాలు అమల్లోకి రావడం లేదు. కొన్నిచోట్ల కొంతమంది వ్యాపారులు వస్తువులను, ద్రవాలు లేదా గింజలను, ప్లాస్టిక్ కవర్లలో పెట్టి యథేచ్ఛగావిక్రయిస్తున్నారు. ఈ కవర్లపై కంపెనీ పేర్లు, బరువు వంటి కొలతలు ఉండటం లేదు. వ్యాపారి చెప్పిందే కొలత . అతను నిర్ణయించిన ధరకే మనకు కావలసిన వస్తువులను. కొనుగోలు చేయాల్సిందే.

**ఇదిలా ఉండగా...** తూనికలు-కొలతల చట్టాన్ని అమలుచేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ప్రతి రాష్ట్రంలో ఉన్నట్లే మన రాష్ట్రంలో కూడా లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ ప్రధానాధికారిగా విభాగం పని చేస్తోంది. రీజనల్ డిప్యూటీ కంట్రోలర్‌లు, అసిస్టెంట్ కంట్రోలర్స్, డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్లు ఈ శాఖలోని ప్రధానమైన అధికారులు. ఉండి విధులు నిర్వహిస్తున్నారు.

**ఎవరికి ఫిర్యాదు చేయాలి?..** తూనికలు-కొలతల విషయంలోమోసపోయినట్లు భావించినప్పుడు స్థానిక లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేయావచ్చు. లేదా కంట్రోలర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. లీగల్ మెట్రాలజీ గ్రీవియన్స్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. వ్యాపారి మోసగిస్తున్నట్లు నిరూపణ అయితే ఆ వ్యాపారికి జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా విధించే అవకాశం ఉంది. కానీ ఈ వ్యవహారాల్లో ఇప్పటివరకు జిల్లాలో. ఎంతమంది వ్యాపారులపై చేశారు? జరిమానా విధించారు? చట్ట ప్రకారంగా శిక్షలు ఎవరికైనా పడ్డాయా? చట్టబద్ధమైన వ్యాపారం చేస్తున్న ఎంతమంది వ్యాపారుల లైసెన్సులు రద్దు చేశారు? ఇలాంటి ప్రశ్నలు వేస్తే సంబంధిత అధికారుల నుంచి సమాధానమే రాదు. స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976, స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 1985లలో 1986లో చేసిన సవరణల వల్ల వినియోగదారులు, గుర్తింపు పొందిన వినియోగదారుల సంఘాలు నేరుగా కోర్టుల్లో కేసులు దాఖలు చేసే అవకాశం లభించింది. సవరణలకు ముందు ఈ అధికారం కేవలం తూనికలు-కోలతల అధికారులకు మాత్రమే ఉండేది. వినియోగదారుల రక్షణ చట్టం అమలులో భాగంగా ఏర్పాటైన జిల్లా వినిగదారుల ఫోరం, రాష్ట్ర కమిషన్, జాతీయ కమిషన్‌లలో కేసు దాఖలు చేసి నష్టపరిహారం పొందవచ్చు.

**తెలుగులో తొలి ఇ-బుక్ విడుదల..** తూనికలు-కొలతల విషయంలో జరుగుతున్న మోసాలకు సంబంధించి వినియోగదారులు అప్రమత్తం కావాలంటే ముందుగా వారిలో ఆయా చట్టాల గురించిన అవగాహన పెంపొందాలి. అపుడే వారు వ్యాపారులను ప్రశ్నించి సమస్యల పరిష్కరణకు కృషి చేయటం సాధ్యమవుతుంది. ఈ భావనతోనే దశాబ్ద కాలం క్రితమే తెలుగులో తూనికలు-కొలతల శాఖ గురించిన వివరాలతో 'వినియోగదారుల రక్షణలోతూనికలు-కొలతలు' పుస్తకాన్నిప్రచురించిన కన్స్యూమర్ ఎడ్యుకేషన్ సొసైటీ మరో ప్రయోగం చేసింది. కంప్యూటర్ లిటరసీ పెరుగుతున్న నేపథ్యంలో ఇ-బుక్‌ల ద్వారా విద్యార్థులలో అవగాహనను కల్పించటం సులభమని భావిస్తూ ఎలక్ట్రానిక్ పుస్తకాన్ని విడుదల చేయాలని కన్స్యూమర్ ఎడ్యుకేషన్ సొసైటీ భావించింది. దానిలో భాగంగాతూనికలు-కొలతలపై తొలి ఇ-బుక్‌ను గతంలో విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని వికాస ధాత్రి వెబ్‌సైట్ ద్వారా ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కల్పించటంతో పాటు ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో లేనివారి కోసం ఈ ఇ-బుక్‌ను కాంపాక్ట్ డిస్క్‌ల రూపంలో అందజేయటం జరిగింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కుంటూ వినియోగదారుల ఉద్యమాన్ని వ్యాప్తి చేయటానికి ఇది ఒక చక్కటి ఉదాహరణ. దీన్ని ఇప్పుడు ఉపయోగించుకోవాల్సిన అవసరంఉంది. వినియోగదారుల విద్య లక్ష్యంగా పాఠశాలల్లో 'కన్స్యూమర్ క్లబ్'లను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు, వినియోగదారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులను అరికట్టండి

(మొదటిపేజీ తరువాయి)

విస్తృతస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని విజిలెన్స్ ఎస్పీకి సూచించటం జరిగిందన్నారు. వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత ఉందని, దీనిలో కొన్ని లోపాలు గుర్తించటం జరిగిందని, వాటిని సరిచేసుకొని పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించటం జరిగిందన్నారు. సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహణకు పటిష్టమైన విధానంను తీసుకురావటం జరుగుతుందని, ఫిర్యాదులకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబరును ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. టోల్ ఫ్రీ నెంబరుకు వచ్చిన ప్రతి ఫిర్యాదును పూర్తి స్థాయిలో పరిష్కరించి, వివరాలను నమోదు చేయటం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించే రైతులు నష్టపరిచే ఇటువంటి పనులను నిలిపివేయాలన్నారు. తనిఖీలలో పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, దీనిలో పార్టీల రహితంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుకు కేంద్ర విత్తన చట్టంలోను అవసరమైన సవరణలు తీసుకుచ్చే అవకాశాలను పరిశీలించటం జరుగుతుందన్నారు. అదే విధంగా వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వం సరఫరా చేస్తున్న విత్తనాలను నిర్దేశించిన విధంగా శాంపిల్స్ తీసి నాణ్యత పరీక్షలు నిర్వహించటంతో పాటు ఫలితాలను డ్యాష్ బోర్డులో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించటం జరిగిందన్నారు. పంటలకు సాగు నీరు సరఫరా అంశాలపై సమీక్షించి వాటిలో మెరుగుపర్చాల్సిన అంశాలపై చర్చించటం జరిగిందన్నారు. ఇన్నోవేషన్ పంటల సాగుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పథకం సహకారం అందించే పామాయిల్ తోటల పెంపకంకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంచించే అంశాలపై చర్చించామన్నారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధశాఖలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఎన్టీఆర్ భద్రత పించన్లు పెంపుదల చేసి పెన్షన్ తో పాటు మూడు నెలల బకాయిలు కలిపి సోమవారం నుంచి రూ. 7000 రాష్ట్రంలోని సుమారు 65 లక్షల కంటే ఎక్కువ మందికి పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. గతంలోను సామాజిక భద్రత పెన్షన్లు రూ.2000 పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తుతం రూ.4000 కు పెంచటం జరిగిందన్నారు.

తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సన్నద్ధత ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు అరికట్టడం తదితర అంశాలపై అధికారులతో కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష నిర్వహించటం జరిగిందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అరికట్టడానికి నమోదు చేస్తున్న కేసులలో కఠిన చట్టాలు అమలుకు ఉన్న అవకాశాలను, అధిక ధరలకు విక్రయాలు జరగకుండా, నిబంధనల ప్రకారం విక్రయించే దుకాణాల వద్ద స్టాక్, ధరలు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించటం జరిగిందన్నారు. వ్యవసాయ యంత్రపరికరాలను సొసైటీలకు కాకుండా గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హయంలో ఇచ్చిన విధంగా వ్యక్తగతంగా పంపిణీ చేసే అంశాలపై వివరాలు అందించాలని తెలపటం జరిగిందన్నారు. ఇరిగేషన్ తో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి వ్యవసాయం అనుబంధ రంగాలకు ఇచ్చే నిధులను సమకూర్చుకునే తదితర అంశాలపై విపులంగా చర్చించటం జరిగిందని, ఈ మేరకు అధికారులకు సూచనలు అందించామన్నారు. వ్యవసాయదారులకు మేలైన సౌకర్యాలు కల్పించటానికి, నీతివంతమైన పరిపాలన అందించటానికి తప్పుచేసే అధికారులపై సీరియస్ గా చర్యలు తీసుకోవటం జరుగుతుందని, విజిలెన్స్, ఎసీబీ వంటి సంస్థల ద్వారా చర్యలు తీసుకోవటం తదితర అంశాలపై చర్చించటం జరిగిందన్నారు. జీడీసీసీ బ్యాంకులో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని, బాధ్యులను గుర్తించి శిక్షించాలని ఆదేశాలు జారీ చేయటం జరిగిందన్నారు. బ్యాంకు పర్సనల్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న సంయుక్త కలెక్టర్ ను గతంలో జరిగిన అవకతవకలపై నిర్వహించిన విచారణను, ఇతర అంశాలను పూర్తి స్థాయిలో పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించటం జరిగిందన్నారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పాలనలో టీడీపీ హయంలో రైతుల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలను రద్దు చేయటంతో జిల్లాలో రైతులు ఎదుర్కోంటున్న ఇబ్బందులు, నష్టాలు తదితర అంశాలపై సమీక్షించటం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే 12 పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవటం వలన రైతులకు జరిగిన నష్టంపై సమీక్షలో కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ విశ్లేషణ చేయటం జరిగిందన్నారు. కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ కు వ్యవసాయ, అనుబంధశాఖలలో భాగమైన కేంద్ర గ్రామీణాభివృద్ది శాఖ ను కేటా యించటం మన అదృష్టమని, వ్యవసాయం అనుబంధశాఖలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేస్తూ ఉన్న అవకాశాలపై అధికారులు ప్రతిపాదనలు అందిస్తే వాటి అమలుకు కేంద్రమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటార న్నారు. రైతులకు నష్టం జరిగినప్పుడు పరిహారం కంపెనీల ద్వారా కాకుండా రాష్ట్ర బడ్జెట్ కు ఇవ్వటం తప్పనే అభిప్రాయంను అధికారులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు. దీనికి సంబంధించి గతంలో టీడీపీ పరిపాలనలో అమలు చేసినట్టు రైతులకు అధిక ప్రయోజనం కలిగేలా రైతుల భీమాను కేంద్ర ప్రభుత్వం పసల్ భీమా తో జోడించి అంశాలపై చర్చించటం జరిగిందన్నారు . కేంద్ర వ్యవసాయశాఖ చట్టంలోను లోపాలు సరిచేస్తూ చేయాల్సిన మార్పులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళతామని కేంద్ర మంత్రి అధికారులకు హామీ ఇవ్వటం జరిగిందన్నారు.

## రజకుల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం

### గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రజకుల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి పేర్కొన్నారు. గుంటూరు అమరావతి రోడ్డులో అన్నదాన సత్రంలో రజక సోదరుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి కి. ఆదివారం అభినందన సభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భముగా ఎమ్మెల్యేగా గళ్ళా మాధవి అత్యధిక మెజారిటీతో గెలవటంతో రజకసోదరులు అభినందన సభ ఏర్పాటు చేసి, గళ్ళా మాధవిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తన గెలుపులో రజకులు కీలక పాత్ర పోషించారని, వారి కృషిని ఎప్పటికి మరవబో నని మాధవి హామినిచ్చారు. అదేవిదంగా రాష్ట్రంలో ఇప్పటికి రజకులు అనేక ఇబ్బందుల్లో ఉన్నారనని, టీడీపీ ప్రభుత్వ హయాంలో రజకులను ఎస్సీల్లో చేర్చాలని చంద్రబాబు నాయుడు ప్రతి పాదనలు కూడా చేశారన్నారు. వారి సంక్షేమం కోసం దోబీఘూట్‌లతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు పేద ప్రజల సంక్షేమం కోసం పని చేశారన్నారు. రజక సంఘ నాయకులు, పార్టీ నేతలు పెదా ఎత్తున పాల్గొన్నారు.

## లైసెన్సులు లేకుండా పురుగుమందులు, విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

### విజిలెన్స్ ఎస్పి ఈశ్వర రావు హెచ్చరిక

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఉమ్మడి గుంటూరు జిల్లాలోని విత్తన/ఎరువుల /పురుగుమందుల వ్యాపారస్తులకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ అధికారి కె. ఈశ్వర రావు ఆదివారం కొన్ని ప్రత్యేక సూచనలు చేశారు.. 2024-25 సీజన్లో వ్యాపారస్తులు వారి వ్యాపార నిర్వహణ లో విధిగా పాటించాలని సూచించారు. కొన్ని విషయాలను వారికి తెలియపరిచారు. వ్యవసాయ శాఖ జారి చేసిన లైసెన్సులు లేకుండా విత్తన/ఎరువుల/పురుగుమందులను విక్రయించ రాదని కోరారు విక్రయ లైసెన్స్ లను అమ్మకపు కేంద్రములోను, గిడ్డంగిలోను ప్రదర్శించాలని చెప్పారు.. అమ్మకపు కేంద్రమునకు వచ్చిన నిల్వలను స్టాకు రిజిస్టరులో నమోదు చేసిన తదుపరి మాత్రమే అమ్మకాలు ప్రారంభించాలి.. షాపుల్లో అమ్మకానికి ఉంచిన విత్తన నిల్వలకు సంబంధించిన సోర్స్ ఆఫ్ సప్లై సర్టిఫికెట్లను సంబంధిత ఉత్పత్తి దారుని నుండి కానీ, పంపిణీదారుని నుండి కానీ తప్పనిసరిగా పొంది ఉండాలని చెప్పారు. అమ్మకపు కేంద్రములో అమ్మకమునకు ఉంచిన పురుగుమందుల నిల్వలకు సంబంధించిన ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను డీలర్ వద్ద ఉంచుకోవాలని చెప్పారు. అమ్మకపు కేంద్రములో అమ్మకమునకు ఉంచిన ఎరువుల నిల్వలను తప్పనిసరిగా O-ఫారం జత చేసుకోవాల న్నారు. జి-1, జి-2, జి-3 పర్మిషన్ ఉన్న బయో మందులను మాత్రమె విక్రయించాలని సూచించారు. ఎరువులు పురుగు మందులు షాపుల్లో ఉన్న నిల్వలను, ధరలను సూచించు బోర్డును విధిగా ప్రదర్శించి సదరు బోర్డును ప్రతి రోజు సరిచూసుకోవాలన్నారు. డీలర్లు డిమాండ్ ఉన్న రకాలను కృత్రిమ కొరత సృష్టించ కూడదు. డీలర్లు డిస్ట్రిబ్యూటర్ల నుండి మాత్రమే కొనుగోలు చేసి రైతులకు అమ్మకములను నిర్వహించవలెను. స్టాక్ పాకేట్ల /బస్తాలుపై గల గరిష్ట అమ్మకపు ధరలకు మించి విక్రయించ రాదన్నారు. రైతులు వారు కోరిన రకాలను మాత్రమే సరఫరా చేయవలెను. అలా కాక రైతుని మభ్యపెట్టి, వారి వద్దనున్న రకములను అంటకట్టుటకు ప్రయత్నించరాదు.) రైతులకు తప్పని సరిగా బిల్లు లు ఇవ్వాలని చెప్పారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు నిబంధన పాటించకుండా ఎరువులు, విత్తనాలు, పురుగుల వ్యాపారం నిర్వహిస్తే అలాంటి వారి. వారి లైసెన్సుల రద్దుకు జిల్లా కలెక్టర్ కు సిఫార్సు చేస్తామని చెప్పారు.



# ఆక్రమణలో ఆర్ అండ్ బి రోడ్డు

## అవస్థలు పడుతున్న వాహన శోధకులు

**ఈపూరు, మేజర్ న్యూస్ :** వినుకొండ నుండి హైదరాబాద్ వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు ఈపూరు మండలంలో ఆక్రమణనకు గురి అయింది. కొండ్రముట్ల నుండి బొమ్మరాజు పల్లి వరకు ఆర్ అండ్ బి రోడ్డు ఇరువైపులా ఆక్రమించుకోవడం వల్ల వాహన సోదకులు ఆ రోడ్డు గుండా వెళ్ళు సమయంలో నాన్న ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రోడ్డు ఇరువైపులా ఆక్రమణదారులు ఆక్రమించుకొని శాశ్వత భవనాలు నిర్మించి అద్దెకు ఇచివున్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేకసార్లు ఆక్రమణలు తొలగించుటకు మండల అధికారులు సర్వే కూడా నిర్వహిం చారు. సర్వే నిర్వహించి హద్దులు కూడా వేయటం జరిగింది. అయితే కొందరు మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు ఆక్రమణద ారుల వద్ద డబ్బులు తీసుకుని ఆక్రమణ తొలగించుటను నిలిపివేశారని గతంలో ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆక్రమించిన వారిలో అధిక శాతం మంది వైసీపీ వారు ఉండడంతో అధికారులు కూడా ఏమీ చేయలేకపోయారు. ఈపూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద, మెయిన్ రోడ్డు ప్రధాన సెంటర్లో రెండువైపులా శాశ్వత కట్టడాలు కట్టి భవనాలను అద్దెకిచారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆక్రమణదారు ల వద్ద నుండి గతంలో ఆర్ అండ్ బి అధికారులు కూడా మామూలు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ఆ క్రమం తొలగించాలని మండల ప్రజలు కోరుచున్నారు.

## నేటి నుండి ఇంటి వద్దకే పింఛన్

- ప్రతి ఇంటి పెద్ద కొడుకు సీఎం చంద్రబాబు నాయుడు
- అవ్వ తాతలు, అక్కా చెల్లెమ్మలు ఇక అధైర్య పడనవసరం లేదు
- పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు మేజర్ న్యూస్ : సామాజిక పింఛనదారులందరికీ నేటి నుండి ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేయనున్నట్లు పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న 3000 పింఛన్ను 4000 కి పెంచిన విషయం గుర్తు చేశారు పింఛను మొత్తం పెంచుతున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించిన నాటి నుంచి అంటే మూడు నెలల బకాయిలతో కలిపి జులైలో 7000 వంతు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు ఆ తరువాత నెల నుండి యధా విధిగా ప్రతి నెల 4000 అందజేస్తారని అన్నారు సచివాలయం ఉద్యోగులతో అవ్వ తాతలకు అక్కా చెల్లెమ్మలకు పింఛన్లు పంపిణీ చేస్తున్నారని వారితో పాటు గ్రామస్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు స్థానికంగా సచివాలయంలో అవసరమైనంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారని వారితోనే ఇంటి వద్ద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని అందుకు సీఎం చంద్రబాబు నాయుడు కసరత్తు చేస్తున్నారని వివరించారు.

## ఘనంగా అబ్బూరి పదవి విరమణ కార్యక్రమం





**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేస్తున్న అబ్బూరి వెంకటేశ్వర్లు పదవి విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని కార్యాలయ సిబ్బంది కార్యాలయం ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదవీవిరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మక్కిన మల్లికార్జునరావు పాల్గొని మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహించి గత ఏడు సంవత్సరాలుగా వినుకొండ డిప్యూటీ తాసిల్దారుగా ఎంతో అంకితభావంతో విధులు నిర్వహించి నిస్వార్థంతో ప్రజలకు రైతులకు సేవలు అందించారని కొనియాడారు. అనంతరం అబ్బూరి దంపతులను దుశ్యాలవ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ పి బ్రహ్మయ్య, వినుకొండ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, మరొక తాసిల్దార్ దానియేలు, లాయర్లు రామకోటేశ్వరరావు, సైదారావు, డీలర్ల సంఘం అధ్యక్షులు అక్కయ్య, సూర్యపేట సీఐ పి రాఘవులు, అబ్బూరి వీరయ్య, అనుమల వెంకయ్య చౌదరి, కొరకంచి వెంకట్రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీహరి, వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిద్దె తోటల పెంపకం అందరికీ ఆరోగ్యం

**కె అమల కుమారి, డి.పి.యం పల్నాడు**




**మేజర్ న్యూస్, నరసరావుపేట :** ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఆదివారం మిద్దె తోటల గ్రూప్ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు మిద్దె తోటలు వేసిన సభ్యులు మరియు పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిద్దె తోటలు వేసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన ఆహారం ప్రతి ఒక్కరికి అందుతుందని అన్నారు. ఇప్పుడు మార్కెట్లో దొరికే కూరగాయల్లో రసాయనాలు ఎక్కువగా వాడిన కూరగాయలు మాత్రమే దొరుకుతున్నాయి, అవి తినడం వల్ల మనకు అనేక రకాలైన్ రోగాలు వస్తున్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరు మిద్దె తోటలలో కూరగాయలు వేసుకొని ఆరోగ్యకరమైన ఆహారం తినాలని అన్నారు. ఈ సందర్భంగ సభ్యులకు మిద్దె తోటలు వేసుకోవడానికి 15 రకాల చామంతి మొక్కలు మరియు కూరగాయ మొక్కలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలొ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.





## డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం

**వినుకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక వెల్లటూరు రోడ్డులోని హనుమాన్ నగర్ జీరో లైన్ వద్ద జనంతో ఉన్న లారీ మలుపు తిరుగుతూ మున్సిపల్ నీరు సరఫరా అయ్యే పైప్ లైన్ కు బిగించిన వాల్ గుంతలో లారీ ముందు టైరు దిగబడడంతో లారీ ఒక్కసారిగా గుంతలో కృంగిపోయింది. దీంతో లారీలో ఉన్న ప్రయాణికులు ఒకసారిగా భయంతో కేకలు వేశారు. లారీ డ్రైవర్ సయస్ఫూర్తిగా వ్యవహరించి లారీని ఇంజన్ ఆపివేయడంతో ప్రయాణికులు వెంటనే క్రిందకు దిగారు. గుంతపై బండ ఉన్నప్పటికీ లారీ బరువుకు ఓ పక్కకు జరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు లారీ డ్రైవర్ తెలిపాడు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# అంగన్‌వాడీలకు న్యాయం చేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును కోరిన యూనియన్ సభ్యులు**



**మేజర్ న్యూస్, నరసరావుపేట :** రిటైర్మెంట్ బెనిఫిట్ క్రింద మొదటి వర్కరికి 50వేల రూపాయలు నుండి లక్షరూపాయలకు, హెల్పర్కు 20 వేల రూపాయలు నుండి 40వేల రూపాయలుకు పెంచుతూ జీవో నెంబర్ 47 ఇచ్చారు. అయితే దీనిని మార్పు చేస్తూ గతంలో సమ్మె సమయంలో జరిగిన చర్చల మినిట్స్ కాపీలో అంగీకరించిన విధంగా వర్కర్కు లక్ష 20వేల రూపాయలు, హెల్పర్కు 60వేల రూపాయలు ఇచ్చే విధంగా జీవోను మార్పుచేయాలని కోరుతు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు నరసరావుపేట శాసనసభ్యులు డా!! చదలవాడ అరవిందబాబును కోరారు. ఆదివారం ఆయన కార్యాలయంలో కలిసిన యూనియన్ సభ్యులు అంగన్వాడీలకు ఇంకా రావాల్సిన జీవోలు వెంటనే ఇప్పించాలని, రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని, సర్వీస్లో ఉండి చనిపోయిన వారికి దహన ఖర్చులు క్రింద 20 వేల రూపాయలు జీవో ఇవ్వాలని మరియు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంలో ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రధానమంత్రి జీవిత భీమా అమలుచేయడానికి ఉత్తర్వులు జారీచేయాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు కూడా అనులు చేయాలని, సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులన్ని రద్దు చేయాలని, ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసి, ఈ కమిటీ అధ్వర్యంలో సంపూర్ణ పోషణ మెనూ, మెనూ ఛార్జీలు పెంపు అంశాలు పరిశీలన చేసి పరిష్కారానికి కృషిచేయాలని, 4 యాప్ల ఒకే యాప్ గా మార్పు చేయాలని, 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీచేయాలని, వర్కర్లకు పంపిణీ చేసిన సెల్ఫోన్ల సమస్యలు, లబ్ధిదారులకి నాణ్యమైన సరుకుల సరఫరా, వేసవి సెలవులు, తదితర సమస్యలు పరిష్కారం కోసం వెంటనే సబ్ కమిటీని ఏర్పాటుచేయాలని కోరారు. అలాగే సమ్మెకాలంలో చనిపోయిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు కూడా కనీసం దహన ఖర్చులు క్రింద 20వేల రూపాయలు ఇప్పించాలని, అర్హత కలిగిన అంగన్వాడీలకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్ సభ్యులు కోరారు. సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తా అని తెలియజేసారు.

## బిజెపి ఆధ్వర్యంలో మన్ కీ బాత్



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి మన్‌కీ బాత్ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలోనాయకులు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ మన రాష్ట్రం లోని అరకు కాఫీ గురించి,కేరళలోని గొడుగులు తయారీ గురించి, జమ్మూకాశ్మీర్ లోని కూరగాయలు లండన్‌కి పంపించడం గురించి, కువైట్లో ఒక భరత్ మహిళ యోగశిక్షకురాలుగా మారిన విషయం గురించి దేశంలోని అన్ని ప్రాంతాల్లో జరుగుచున్న అభివృద్ధిని గురించి వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ లెనిన్, పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు, జిల్లా కార్యదర్శి సుజాత, పట్టణ ఉపాధ్యక్షులు సుధా గణేష్ బాబు, గర్రె రామచంద్రరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కోట వెంకట సుధాకర్, దేసు వెంకట లక్ష్మీనారాయణ,కోశాధికారి దేవతి చిన్న నరసింహారావు, గర్రే ప్రతాప్ అవ్వారి శంకర్రావు, అప్పల రాజా, కంచర్ల వీరభద్రాచారి, కొల్లిపర రామ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు

ఈపూరు మేజర్ న్యూస్:-మండలంలోని అంగుళూరు గ్రామంనందు వేంచేసి ఉన్న నీలంపాటి అమ్మవారికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు,టిడిపి నాయకులు ఆదివారం మొక్కులు తీర్చుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,నరసరావుపేట పార్లమెంట్ సభ్యులుగా లావు కృష్ణ దేవరాయలు,వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులుగా జీవి ఆంజనేయులు గెలిస్తే 101 కొబ్బరికాయ కొడతానని కట్ట రాజేంద్ర రావు అమ్మవారికి మొక్కుకున్నారు. కోటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా తమ కోరిక తీరునందుకు గాను ఈపూరు మండలం,అంగలూరు గ్రామం నందు కట్టా రాజేంద్రరావు శ్రీ నీలంపాటి అమ్మవారికి 101 కొబ్బరికాయలు మొక్కు చెల్లించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





# ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక





**వినుకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది.పట్టణం లోని హనుమాన్ నగర్ వద్ద గల వాటర్ ప్లాంట్ నందు గౌరవ అధ్యక్షుడు ఐ న్యూస్ లో పనిచేస్తున్న రెడ్డి నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఎంపిక జరిగింది.ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా యార్లగడ్డ రామ మోహన్ రావు(99 టీవీ),వైస్ ప్రెసిడెంట్గా పఠాన్ యూసఫ్ ఖాన్(సిటీ న్యూస్),ప్రధాన కార్యదర్శిగా ములక తులసీరామ్( భారత్ టుడే),సహాయ కార్యదర్శి యలమంచిలి రమేష్ బాబు(6టీవీ), కోశాధికారిగా అరవపల్లి సైదారావు(రాజ్ టీవీ), గౌరవ సలహాదారుడిగా కే సుబ్బారావు (టీవీ5) న్యాయ సలహాదారునిగా చంద్రం (సిటీ న్యూస్) సభ్యులుగా మర్రెడ్డి బాబు, పసుమర్తి శ్రీను,పెద్ది శెట్టి దుర్గా,నడికుడి సాంబశివరావు, ఏవి నారాయణ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.

## వెల్దుర్తిలో పింఛన్ల పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే





**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి స్వగ్రామమైన వెల్దుర్తిలో సోమవారం ఉదయం 6 గంటలకు పెంచిన పింఛన్లను ఎన్టీఆర్ భరోసా పేరుతో లబ్ధిదారులకు అందించనున్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా పెరిగిన పింఛన్ 4000 రూపాయలతో పాటు ఏప్రిల్,మే, జూన్ నెలలకు సంబంధించి అదనంగా మరో 3 వేలుతో కలిపి మొత్తంగా 7వేల రూపాయలు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి నేరుగా అందించనున్నారు. అనంతరం మాచర్ల పట్టణంలోని పలు వార్డులలో లబ్ధిదారులకు పెంచిన సామాజిక పింఛను అందజేయనున్నారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో, పట్టణాలలో ఆయా సచివాలయ ఉద్యోగులతో కలిసి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెరిగిన పింఛన్ ను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచించారు.

## రెండవ పోలీస్ స్టేషను పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే మీ కోసం అనే కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోలీస్ శాఖ కృషి చేస్తుంది. సోమవారం 1-7-2024 రెండవ పట్టణ పోలీసు స్టేషన్ లో సీఐ భాస్కరరావు ఆధ్వర్యంలో మీ కోసం అనే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. రెండవ పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సీఐ భాస్కర్ పత్రిక ప్రకటన లో తెలియజేశారు.

## డాక్టర్స్ డే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం 11 గంటలకు నరసరావుపేట పట్టణంలో రైల్వే స్టేషన్ సమీపంలోని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ నందు డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను సన్మానించుట. డాక్టర్ సి. గౌతమి ఎండి డిజిఓ, డాక్టర్ నంద్యాల రామ ప్రసాద్ రెడ్డి ఎండి, అతిధులు, %న్రా%.రంగారావు రాష్ట్ర మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి, చేగు వెంకటేశ్వరరావు శ్రీ వాసవి మిత్ర మండలి అధ్యక్షులు, వె ల్లంపల్లి కేశవరావు చైర్మన్ శ్రీ కల్పవల్లి సేవా ట్రస్ట్, శ్రీమతి పూనూరి కృష్ణకుమారి చైర్మన్ రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్, శ్రీ తాళ్లూరి సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ చాంబర్ సెక్రెటరీ పాల్గొనిదరు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమం వినుకొండ లో

### పల్నాడు జిల్లా వినుకొండ రూరల్ సీఐ సుధాకరరావు



వినుకొండ మేజర్ న్యూస ప్రతి సోమవారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్య క్రమాన్ని వి జ య ం వ ం త ం చేసుకోవాలని రూరల్ సీఐ సుధాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మీ సమస్యలపై వినుకొండ రూరల్ మండలాలైన ఈపూరు,నుజండ్ల,బొల్లాపల్లి,శావల్యాపురం మండలాల ప్రజలు సుదూర ప్రాంతాల నుండి జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్ కి ఫిర్యాదు చేసేందుకు పల్నాడు జిల్లా,నరసరావుపేట ఎస్పీ కార్యాలయానికి వెళ్ళవలసిన అవసరం లేదని అన్నారు.వినుకొండ రూరల్ సర్కిల్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం ద్వారా ఎస్పీగారికి కి ఫిర్యాదు చేసినట్లుగానే భావించి,మీరు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించినట్లుగా రిసిప్ట్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అట్టి ఫిర్యాదులపై సత్వర పరిష్కారం జరుగుతుందని,సిఐ సుధాకరరావు అన్నారు.ఈ కార్యక్రమాన్ని వినుకొండ రూరల్ మండలాలైన ఈపూరు, నుజండ్ల,బొల్లాపల్లి,శావల్యాపురం మండలాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అమరావతి పోలీస్ స్టేషన్లో నేడు ప్రజా దర్బార్



**పెదకూరపాడు (అమరావతి) మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అమరావతి పోలీస్ స్టేషన్ లో నిర్వహించబడును అని అమరావతి సిఐ ఓ ప్రకటనలో తెలిపారు. అమరావతి సిఐ ఏ.వి. బ్రహ్మంగారు ఉదయం 10 గంటల నుండి పోలీస్ స్టేషన్ లో అందుబాటులో ఉండేదరు. కావున అమరావతి మండల ప్రజలు వారికి గల సమస్యలు విన్నవించుకొనుటకు వచ్చి ఫిర్యాదు చేసుకొనవచ్చును. కావున ఎవరైనా వారికి ఉన్న క్రిమినల్ మరియు కుటుంబ సంబంధమైన ఫిర్యాదులు ఉన్నట్లయితే తప్పకుండా ఈ కార్యక్రమనకు హాజరయ్యి ఫిర్యాదులను అందజేసి సమస్యలకు సత్వర పరిష్కారం పొందగలరు. ఈ కార్యక్రమము ప్రతి సోమవారము అమరావతి పోలీస్ స్టేషన్లో నిర్వహించబడును కావున అమరావతి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన కోరారు.

## పదవీ విరమణ చేసిన ఎంఈఓకు ఘన సన్మానం



**మాచర్ల మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి రెంటచింతల, మాచర్ల,దుర్గి మండలాల విద్యాశాఖాధికారిగా సేవలందించి పదవీ విరమణ చేసిన వేముల నాగయ్య ను మదర్ థెరిస్సా సేవా సమితి సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జక్కిరెడ్డి మర్రెడ్డి, గాదె కిరీటిరెడ్డి మాట్లాడుతూ నాగయ్య వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసేవారన్నారు.దశాబ్ద కాలంగా మండల విద్యాధికారిగా సేవలందించి ఉన్నతాధికారులచే ఎన్నో ప్రశంసలు పొందారున్నారు. ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూనే మదర్ థెరిసా సేవా సమితి గౌరవ సభ్యులుగా ఆయన సేవలు అందించడం అభినందనీయమన్నారు.ఎంఈఓ వేముల నాగయ్య మాట్లాడుతూ తన సేవలను గుర్తించి మదర్ తెరిసా సమితి సభ్యులు తనను సత్కరించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇకనుండి సేవా సమితి ఆధ్వర్యంలో మరిన్ని సేవలను అందించేందుకు ముందుంటాన న్నారు. అనంతరం నాగయ్యను సేవా సమితి సభ్యులు పూలమాలలు, శాల్వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చిలమకూరి నాగిరెడ్డి, మోరా భాస్కరరెడ్డి, జల్లా శ్రీనివాసరావు, జక్కిరెడ్డి చిన్నపురెడ్డి, తుమ్మా మర్రెడ్డి, విజయలక్ష్మీ పండిట్, కసిరెడ్డి శాంతిరెడ్డి, ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎన్నికైన సువర్చలకు సన్మానం



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన సువర్చల అనంతపురంలోని అగ్రికల్చర్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఎంపికైన సందర్భంగా డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ నందు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆదివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెను దుశ్యాలవతో, పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గుజరాత్ లోని వడోదర విశ్వవిద్యాలయంలో చదువుతున్న సువర్చల అనంతపురంలోని అగ్రికల్చర్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఎంపికపోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.అలాగే భారతదేశ వ్యాప్తంగా ఐఏఎస్ లు,ఐపీఎస్ లు,డాక్టర్లు,ఇంజనీర్లు తయారుచేసిన డాక్టర్ లక్ష్మయ్య విద్యాసంస్థలు వినుకొండలో తమ సంస్థలను ప్రారంభించి గత నెలలో ప్రకటించిన సివిల్స్ ఫలితాలలో మొదటి ర్యాంకును కైవసం చేసుకోవటమే కాకుండా,ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ గ్రూప్ టు ఫలితాలలో విజయదుంబి మోగించిన విషయం విధితమే అన్నారు.ఇతర రాష్ట్రాల నుండి,ప్రాంతాల నుండి అనేకమంది విద్యార్థిని విద్యార్థులు ఇక్కడే ఉన్న భ్రమర టౌన్ షిప్ నందు ఐఏఎస్ లు ఐపీఎస్లు తయారవుతున్నారు అని వారు అన్నారు. పూలమాలలతో ఘనంగా సత్కరించారు.సువర్చలా మాట్లాడుతూ తన విజయం లో డాక్టర్ లక్ష్మయ్య పాత్ర మరువలేనిదని వారి సహాయ సహకారాలతో సాధించానని త్వరలో ఐఏఎస్ గా ఎంపికయి డాక్టర్ లక్ష్మయ్య ద్వారా సన్మానం చేయించుకుని వినుకొండ నుండి వెళ్తానని శపథం చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ లక్ష్మయ్య,అడ్మిన్ డైరెక్టర్,అకాడమిక్ డైరెక్టర్ ఫంకస్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘ నియోజకవర్గ అధ్యక్షునిగా చెన్నంశెట్టి బాజీ ఏకగ్రీవ ఎన్నిక





**పెదకూరపాడు, మేజర్ న్యూస్:** పెదకూరపాడు నియోజకవర్గ పద్మశాలి సంఘ అధ్యక్షుడిగా పెద్దకూరపాడు గ్రామానికి చెందిన చెన్నంశెట్టి బాజీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కాకుమాను రమేష్, ప్రధాన కార్యదర్శి చిల్లాపల్లి సత్యం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ ఒక సామాన్య చేనేత కుటుంబంలో జన్మించి పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్న చందాన బాల్యం నుండే సమాజం పట్ల పరిసరాలపట్ల అవగాహన కలిగి తనదైన శైలిలో ప్రతి ఒక్కరికి తన సహాయ సహకారాలు అందిస్తూ అజాతశత్రువుగా అందరితో తలలో నాలుకలా మెలుగుతూ సంఘ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి మన్ననలు పొంది అంచెలంచెలుగా ఎదిగి పద్మశాలి సంఘ నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నికైన చెన్నంశెట్టి బాజీ అభినందనీయులు, ఆదర్శ ప్రాయులని కొనియాడారు. అనంతరం బాజీ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చేనేత రంగంలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ ఎప్పటికప్పుడు వాటి పరిష్కారానికి కృషి చేస్తూ సంఘ సభ్యులను సమన్వయం చేసుకుంటూ వారికి అండగా ఉంటూ నాపై ఉంచిన బాధ్యతను నెరవేర్చడంలో శక్తివంచన లేకుండా న్యాయం చేస్తానని తెలియజేశారు. పద్మశాలి సంక్షేమ సంఘం లో ఉన్న అనుబంధ వృత్తులైనటువంటి వ్యవసాయం భవన కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కూడా తన తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన బాజీ ని సంఘ నేతలు దుశ్యాలువాలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోలి ఎలమంద, అనుముల వెంకటరావు, నక్క మల్లికార్జునరావు, బండారు వెంకటేశ్వర్లు, అనుముల సామ్రాజ్యం, కాటాబత్తిని శ్రీనివాసరావు, పనిధెరపు బ్రహ్మం, నందం సాయి, జిల్లా శ్రీనివాసరావు, నంద్యాల వేణు, చిల్లాపల్లిపానయ్య ,అనుముల ప్రసాదు, సందెపు సాంబయ్య తదితర జిల్లా నియోజకవర్గ మండల నాయకులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులను తిరిగి రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : ప్రజా సంఘాలు



**దుర్గి మేజర్ న్యూస్ :** జూన్ 4 ఎన్నికల ఫలితాలు వెలువడక ముందు నుండి పల్నాడు జిల్లా పరిసర గ్రామాలలో చెలరేగిన కక్షలు, కార్పణ్యాలు గ్రామాలు ఖాళీ చేసి వేరువేరు ప్రాంతాల్లో తలదాచు కుంటున్న వందలాది కుటుంబాలను తిరిగి వారి స్వగ్రామాలకు చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస రావు, ఎంసీపీఐ రాష్ట్ర నాయకులు అబ్రహం లింకన్ లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం దుర్గి మండలం లోని అడిగొప్పల గ్రామంలో మాచర్ల జార్జి, అన్నారావు, దానియేలు తదితరు లపై ఆ గ్రామ పెత్తందారులు కొంతమంది దళితులను ఉసిగొల్పి ఇళ్లల్లో ఫర్నిచర్ ధ్వంసం చేసి,వీరిపై దాడి చేయించడం జరిగిందన్నారు. బీసీలపై, మైనార్టీలపై కూడా దాడికి ప్రయత్నం చేయడంతో గ్రామం వదలి వెళ్ళడం జరిగిందన్నారు. పల్నాడులో అనేక గ్రామాల్లో ఈ దాడులు కొనసాగుతున్నాయని, తొలకరి మొదలై పొలాలు దున్నుకొని, పంటలేసుకోవాల్సిన సమయంలో గ్రామాలు ఖాళీ చేసి వెళ్ళటం బాధాకరమన్నారు. ఒకప్పటి ఉద్యమ ప్రాంతాలు నేడు ఫ్యాక్షన్ గ్రామాలుగా రాజకీయ పార్టీలు మారుస్తుయన్నారు. తమ స్వార్థం కోసం,అధికార ఆధిపత్యం కోసం గ్రామాల్లో దాడులకు పురిగొల్పటం వలన గ్రామాలు నేడు నివురు గప్పిన నిప్పుగా మారా యన్నారు. ఎన్నికలు ఐదేళ్లకు ఒకసారి రావటం ఏదో ఒక పార్టీ గెలవటం ఓడిన పార్టీపై దాడులు కొనసాగటం ఇటీవల కాలంలో పెరిగిపోయా యన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలతో ప్రశాంతంగా ఉన్న పల్నాడు పాలకవర్గ భావజాలంతో నేడు ముఠా కొట్లాటలతో అట్టుడికి పోతుందని మనుషులే కాదు పశువులపై, ఆస్తులు పై కూడా దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఈ రాజకీయ పార్టీల కొట్లాటలో బలికాకుండా, ఫ్యాక్షన్ రాజకీయాలకు దూరంగా చైతన్యవంతంగా, ప్రజలంతా ఐక్యమత్యంగా పాలకవర్గ కుట్రలు ఎండగట్టాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వ యంత్రాంగం చట్టబద్ధంగా నేరం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, వ్యవసాయ పనులు చేసుకునేలా, గ్రామాలు ఖాళీ చేసి వెళ్లిన వాళ్లను తిరిగి గ్రామాల్లోకి రప్పించాలని,జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని, బాధితులకు రక్షణ కల్పించాలని కోరారు.

# రైల్వే ఉద్యోగికి పలువురి అభినందనలు





**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వే ఉద్యోగి అయిన కమర్షియల్ సూపర్వైజర్ చామర్తి భవాని శంకర్ పదవి విరమణ కార్యక్రమం ఆదివారం రైల్వే సహచర ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైల్వే ఉద్యోగులు బంధుమిత్రులు పట్టణ ప్రముఖులు పాల్గొని భవాని శంకర్ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున పాల్గొని భవాని శంకర్ ని వారి సతీమణి కామేశ్వరిని పూలతో,శాలువాలతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మానవ హక్కుల కమిషన్ అవార్డు గ్రహీత పివి సురేష్ బాబు మాట్లాడుతూ మానవ సేవా సమితి రూపకర్త భవాని శంకర్ అని కొనియాడారు.సమాజ హితం కోరే భవాని విరమణ తర్వాత సేవా కార్యక్రమాల్లో వారి కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని గడపాలని ఆయన సేవలను ఇప్పటినుండి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని కోరారు.రైల్వే సీనియర్ డిసిఎం దిలీప్ కుమార్ మాట్లాడుతూ యూనియన్ నాయకుడని,కార్మికుల పక్షపాతి అని రైల్వే లో తమ ఉద్యోగాన్ని సమర్ధవంతంగా బాధ్యత చేపట్టి విరమణ చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మార్క్ స్వచ్ఛంద సేవా సంస్థ,ప్రముఖ న్యాయవాదులు,డాక్టర్లు,అనేక సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యావ్యవస్థకు 'విషమపరీక్ష'




**దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు హాజరైన 'నీట్' పరీక్ష పత్రం ముందే బయటకు వచ్చిందని, పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయనే విషయం పై కేసులు కోర్టు పరిధిలో ఉండగానే జాతీయ అర్హత పరీక్ష (నెట్) ప్రశ్నాపత్రం లీకై పరీక్ష రద్దు కావటం, తరువాత సియస్ఐఆర్ నెట్, నీట్ పీజీ పరీక్షలను వాయిదా వేయడంతో విద్యార్థి లోకం విస్తుపోయింది. నెలల తరబడి కఠోరశ్రమ చేసిన విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. వారి శ్రమ బూడిదలో పోసిన పన్నీరైంది. లీకుల మాఫియా చేతిలో విలవిల్లాడిపోతూ విషమ పరీక్ష నెదుర్కొంటున్న విద్యావ్యవస్థను సమూలంగా సంస్కరించాల్సిన సరైన సమయం ఇదే..!**

ఎంబీబీఎస్ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (నీట్) వ్యవహారం దేశాన్ని కుదిపేస్తోంది. ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంకు రావడం, 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం వివాదాస్పదమయ్యింది. 67 మంది విద్యార్థులు ఆలిండియా ఫస్ట్ ర్యాంకును,నూరు శాతం మార్కులతో సాధించడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**గందరగోళంలో 'నీట్' కౌన్సిలింగ్ :**

వైద్య విద్యలో ప్రవేశాలకు నిర్వహించే నీట్ పరీక్షలో బీహార్‌లో పేపర్ లీకైనట్లు వచ్చిన వార్తలతో అనేక మంది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన కోర్టు విచారణ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించినా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కౌన్సిలింగ్ వాయిదాకు నిరాకరించింది.

ప్రభుత్వ విచారణలో బీహార్‌లో పేపరు లీకైనట్లు ప్రాథమికంగా తేలటంతో దీని భవితవ్యం సందిగ్ధంగా మారింది. మరోవైపు నీట్ పరీక్షలో కొంతమంది విద్యార్థులకు సమయాభావం కారణంగా ఇచ్చిన గ్రేస్ మార్కులు గందరగోళానికి దారితీసాయి. కోర్టు తీర్పుతో ఆ గ్రేస్ మార్కులు రద్దు చేసి వారికి తిరిగి పరీక్ష నిర్వహించాలని నిర్ణయించారు.

**యూజీసీ-నెట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ ..**

ఎన్‌టీఏ నిర్వహించిన నీట్-యూజీ పరీక్షలో అక్రమాలు జరిగాయని ఆరోపణల వివాదం కొనసాగుతుండగానే ఎన్‌టీఏనే జరిపిన యూజీసీ-నెట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడంతో పరీక్ష జరిగిన మరునాడే రద్దు చేసింది. నీట్, నెట్ ప్రశ్నాపత్రాల లీకేజీలు, అవకతవకల ఆరోపణలపై వివాదం కొనసాగుతుండగానే జాతీయ పరీక్ష సంస్థ(ఎన్‌టీఏ) మరో కీలక నిర్ణయం తీసుకుంది. సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ (సైన్స్ కోర్సుల్లో పీహెచ్‌డీ ప్రవేశాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లకు అర్హత పరీక్ష) ను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. పరీక్షల కొత్త తేదీలను తర్వాత ప్రకటిస్తామని ఎన్‌టీఏ తెలిపింది.

**నీట్ పీజీ పరీక్ష వాయిదా :**

గందరగోళ పరిస్థితులు నెలకొనడం, ఎన్‌టిఏ విశ్వసనీయత దెబ్బతినటంతో నీట్ పీజీ పరీక్ష సైతం వాయిదా వేసారు. పరీక్ష ముందు రోజు అకస్మాత్తుగా వాయిదా వేయడంతో విద్యార్థులు అయోమయంలో పడి తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. అనేక వ్యయప్రయాసలకోర్చి చేసిన ప్రిపరేషన్ వృధా అయిందని మథన పడుతున్నారు. కోచింగ్‌లకు వెచ్చించిన వేల రూపాయలను తలచుకొని దిగులుపడుతున్నారు. నీట్ పీజీ పరీక్ష వాస్తవానికి మార్చిలోనే నిర్వహించాల్సి ఉంది. ఈ పరీక్ష ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడింది. ఫలితంగా విద్యా కాలెండర్ అస్తవ్యస్తమౌతోంది.

**లీకుకు కారణాలు......**

బై.పి.సి. విద్యార్థుల అంతిమ లక్ష్యం మెడిసిన్‌లో సీటు సాధించడం. అందుకు గల ఏకైక మార్గం 'నీట్' పరీక్షలో మంచి ర్యాంకు సాధించడం. ప్రతి సంవత్సరం దాదాపు 25లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతారు. కానీ ఉన్న సీట్లు సుమారుగా లక్ష మాత్రమే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 706 మెడికల్ కాలేజీలు ఉండగా వాటిలో 1,08,940 సీట్లున్నాయి. దీనిలో వివిధ రిజర్వేషన్లు, మళ్ళీ నేషనల్ పూల్‌లో కొన్ని సీట్లు ఉంటాయి. ఫలితంగా తీవ్రమైన శ్రమ చేస్తే గాని సీటు రాదు. అందువల్ల అడ్డదారిలో సీటు సంపాదించాలనుకునేవారు అక్రమ మార్గంలో పేపరును పొంది ర్యాంకు సంపాదించడం కోసం దళారులను ఆశ్రయిస్తు న్నారు. వీరికి రాజకీయ నాయకుల అండ, అధికారుల తోడ్పాటు వల్ల పరీక్షా పత్రాలు సల్లబజారుకు వెళుతున్నాయి. ఇటీవల నీట్ ప్రశ్నాపత్రం ఒక్కో విద్యార్థి 30-50 లక్షలకు కొన్నామని చెప్పటం దీనికి నిదర్శనం.

**ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తుండటం**

నీట్‌ను ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తుండటంతో పలు రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు జరుగుతున్నాయి.

**మాస్‌కాపీయింగ్**

కొన్నిచోట్ల పరీక్షా కేంద్రాల్లో మాస్‌కాపీయింగ్ జరుగుతున్నదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్. రాజస్థాన్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రం లీక్ అవడం, ఇన్విజిలేటర్లు సాయం చేయడం వంటి అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కారణంగానే ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు ఎక్కువ ర్యాంకులు వస్తున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజా పేపర్ లీకేజీ ఉదంతం అందుకు మరింత బలాన్ని చేకూరుస్తున్నది.

**ఆల్ ఇండియా కోటా**

సాధారణంగా వివిధ రాష్ట్రాల్లోని కళాశాలల్లోని 15 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా కిందికి వస్తాయి. నీట్‌లో మంచి ర్యాంకు వచ్చినవారికే ఈ సీట్లు దక్కుతాయి. అవకతవకల కారణంగా ఉత్తరాది విద్యార్థులకు నేషనల్ పూల్ కోటాలో ఎక్కువ సీట్లు వస్తున్నాయనే విమర్శ ఉంది. ఎయిమ్స్ లాంటి ప్రతిష్ఠాత్మక వైద్య విద్యాసంస్థల్లోనూ వారే ప్రవేశం పొందుతున్నారు.

**పోటీ అధికం**

వైద్య కళాశాలలో ప్రవేశాలకు పోటీ అధికంగా ఉంటుంది. సీట్లు తక్కువగా ఉండటం, అభ్యర్థులు ఎక్కువగా ఉండటమే అందుకు కారణం. దక్షిణాదిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలో వైద్య కళాశాలలు పెరిగాయే తప్ప విద్యార్థులకు లభించే సీట్లు మాత్రం పెరగలేదు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 706 మెడికల్ కాలేజీలు ఉండగా వాటిలో 1,08,940 సీట్లున్నాయి. ఉత్తరాదిలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నదే తప్ప కళాశాలల సంఖ్య పెరగడం లేదు. దక్షిణాదిలో 43,525 సీట్లు ఉండగా, దేశంలోని మిగతా రాష్ట్రాల్లో 65,415 సీట్లున్నాయి. దక్షిణాదిలో భారీగా కళాశాలలు, సీట్లు ఉన్నప్పటికీ విద్యార్థులకు ఆస్థాయిలో మాత్రం ప్రవేశాలు దక్కడం లేదు. టాప్-100 జాబితాలో దక్షిణాది, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తున్నది.




**నిబంధనలు పాటించక పోవటం**

నీట్ పరీక్షల నిర్వహణలో నిబంధనలు పాటించని విషయం థర్డ్ పార్టీ జరిపిన పరిశీలనలో వెల్లడైంది. దాదాపు నాలుగు వేల కేంద్రాల్లో మే 5న నీట్ పరీక్ష జరగగా 399 కేంద్రాలను థర్డ్ పార్టీ పరిశీలకులు సందర్శించి పరీక్షా కేంద్రాల్లో లోపాలు, నిర్లక్ష్యాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం పరీక్ష జరిగే గదిలో రెండు సీసీ కెమెరాలు ఉండాలి. ఇందుకు సంబంధించిన లైవ్ ఫీడ్ నేరుగా ఢిల్లీలోని ఎన్‌టీఏ కేంద్ర కార్యాలయంలోని సెంట్రల్ కంట్రోల్ రూమ్‌లో పర్యవేక్షించాలి. కానీ, 399 పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తే 186 కేంద్రాలలో(46 శాతం) సీసీకెమెరాలు లేవు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లకు అభ్యర్థులకు పంపిణీ చేసే వరకు సెక్యూరిటీ గార్డు ఉండాలి. కానీ, 68 కేంద్రాల్లో(16 శాతం) స్ట్రాంగ్ రూమ్‌లకు సెక్యూరిటీ గార్డు లేరు. 83 కేంద్రాల్లో విధులకు రావాల్సిన సిబ్బంది, హాజరైన సిబ్బంది వేర్వేరుగా ఉన్నారు.

**నీరుగారుతున్న లక్ష్యం**

దేశవ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలల ప్రవేశాలకు నిర్వహించే పరీక్షలన్నిటినీ ఒకే గొడుగు కిందకు తెస్తూ కేంద్రం 2017లో నీట్ పరీక్షను ప్రవేశపెట్టింది. రాష్ట్రాల ఆధ్వర్యంలో జరిగే ప్రవేశాలను కేంద్రం జాతీయ పరీక్ష పేరిట తన గుప్పిట్లోకి తీసుకున్నది. వికేంద్రీకృత పద్ధతిలో ఉండే లొసుగుల తొలగింపు, పకడ్బందీ నిర్వహణ అనే బృహత్తరమైన లక్ష్యంతో ఏర్పాటైన నీట్ లక్ష్యం నీరుగారుతున్నది. ఇప్పటికే తమిళనాడు వంటి రాష్ట్రాలు నీట్ పరీక్షను వ్యతిరేకిస్తున్నాయి.

**ప్రభుత్వ చర్యలు :**

విద్యార్థులు, మేధావుల నుంచీ వత్తిడి రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. నీట్ అవకతవకలపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించింది.

**ఎన్ టి ఎ ప్రక్షాళనకు కమిటి**

ఇస్రో మాజీ ఛైర్మన్ కె.రాధాకృష్ణన్ అధ్యక్షతన 7గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల నీట్, నెట్ పరీక్షలలో అవకతవకలతో పాటు పరిక్షలను నిర్వహించే ఎన్‌టీఏను సంస్కరించేందుకు ఈ కమిటీ సూచనలు చేస్తుంది. ఈ క్రింది అంశాలపై కమిటీ నివేదిక ఇస్తుంది.

- పరీక్ష నిర్వహణలో వివిధ స్థాయిల్లో చేయాల్సిన సంస్కరణలు, లీకవ్వడానికి ఆస్కారం ఉన్న మార్గాలు, అవి ఎలా నివారించాలో సూచనలు
- స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పరిశీలన, తీసుకోవాల్సిన చర్యలు.
- అమలులో ఉన్న భద్రతా చర్యలను సమీక్షించి మెరుగుపరచుటకు సూచనలు.
- పేపర్ సెట్టింగ్ విధానం - పరిశీలన - సూచనలు
- ఎన్‌టిఏ ను మరింత సమర్థవంతముగా చేయుటకు సూచనలు.
- ఫిర్యాదులపరిష్కార యంత్రాగాన్ని పటిష్టం చేయడం.

**ఎన్‌టిఏ అధిపతిను ఆ పదవి నుండి తప్పించింది.**

అసమర్థ నిర్వహణకుగాను ఎన్‌టిఏ అధిపతి సుబీర్ కుమార్ సింగ్‌ను ఆ పదవి నుండి తప్పించింది. 1500 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపడంలో సింగ్ కీలక పాత్ర వహించారు.

**పబ్లిక్ ఎగ్జామినేషన్స్**
**(ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం-2024**

నీట్, యూజీసీ నెట్ పేపర్ లీకులపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో, పరీక్షల్లో అక్రమాల కట్టడికి ఉద్దేశించిన చట్టాన్ని కేంద్రప్రభుత్వం నోటిఫై చేసింది. ప్రభుత్వ పరీక్షల (అక్రమాల నిరోధక) చట్టం-2024కి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాలుగు నెలల కిందటే ఆమోదముద్ర వేయగా, కేంద్రం తాజాగా చట్ట నిబంధనలను నోటిఫై చేసింది. ఈ నెల 21 నుంచే ఈ చట్టం అమల్లోకి రానున్నది. దీని ప్రకారం పోటీ పరీక్షల్లో అక్రమాలు పాల్పడితే గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. అలాగే రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉన్నది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు-2024ను లోక్‌సభ ఫిబ్రవరి 6న ఆమోదించగా, 9న రాజ్యసభ ఆమోదించింది. అదే నెల 12న రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. యూపీఎస్సీ, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, రైల్వేస్, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్స్, ఎన్టీఏ నిర్వహించే పరీక్షల్లో అక్రమాలను నిరోధించేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.

**తీసుకోవాల్సిన చర్యలు :**

- పరీక్షల పటిష్ట నిర్వహణకు అన్ని స్థాయిలలో చర్యలు తీసుకోవాలి.
- సాధ్యమైనంతవరకు పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించాలి.
- నార్మలైజేషన్ విధానాన్ని శాస్త్రీయంగా అమలు చేయాలి.
- లీకేజీకి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- చట్టాల అమలు పటిష్టంగా ఉండాలి.
- విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నందున సమాఖ్య స్ఫూర్తిని పాటిస్తూ రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి.

**విద్యావ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసినపుడే పరీక్షలు సజావుగా జరిగి ప్రతిభా వంతులకు సీట్లు వస్తాయి. ప్రతిభ గల, సమర్థ వ్యక్తులు మాత్రమే దేశ అభివృద్ధికి పాటుపడతారు. అందుకు మార్గం కల్పించేలా తల్లిదండ్రులు విద్యావేత్తలు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి.**



**- డా॥ వి. సతీష్**



కె.రాధాకృష్ణన్ రణదీప్ గులేరియా పీజే రావు

**రాధాకృష్ణన్ కమిటీ**

**కమిటీ ఇదే..**

చైర్మన్: కె.రాధాకృష్ణన్ (ఇస్రో మాజీ చైర్మన్)

**సభ్యులు**

- రణదీప్ గులేరియా (ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్)
- పీజే రావు (హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ వైస్ ఛాన్సలర్)
- కె.రామమూర్తి (మద్రాస్ ఐఐటీ గౌరవ ప్రొఫెసర్)
- పంకజ్ బన్సల్ (పీపుల్ స్ట్రాంగ్ సహ వ్యవస్థాపకుడు, కర్మయోగి భారత్ బోర్డు సభ్యుడు)
- ఆదిత్య మిత్తల్ (ఢిల్లీ ఐఐటీ డీన్)
- గోవింద్ జైస్వాల్ (కేంద్ర విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి)

# రాష్ట్ర పురోభివృద్ధికై పునరంకితమవుదాం

## అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడంలో భాగస్వాములమవుదాం...: ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి





**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ ఎంతో పట్టుదలతో గెలిపించిన ప్రభుత్వానికి అండగా నిలిచి అన్ని రంగాలలోనూ రాష్ట్రం అగ్రగామిగా నిలపాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానాలను ఆచరణలో పెట్టేందుకు ఉద్యోగులందరూ పునరంకితం కావాలని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీ నగర్ లోని ఎన్జీవో హోంలో జరిగిన ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎన్నికల పర్యవేక్షణ అధికారి ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి కే. జగదీశ్వరరావు నేతృత్వంలో కో ఆప్షన్ పద్ధతిలో జరిగిన ఎన్నికలలో కార్యదర్శిగా డి. సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం నాగార్జున లను జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ 2014-19 మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు లభించిన ప్రాధాన్యత, 2019-24 మధ్య అనుభవించిన మానసిక వేదన ఉద్యోగులందరూ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటం, వారి శ్రేయస్సు కోసం అవసరమైన చర్యలను తీసుకోవడంలో ఎంత బాధ్యతగా పనిచేస్తుందో మనం గతంలో చూసామన్నారు. అయితే గత ప్రభుత్వ పాలనాకాలంలో రాష్ట్రం ఎన్నో రకాలుగా నష్టపోయిన విషయాన్ని ప్రజలతోపాటు మనం కూడా గుర్తుంచుకోవాలని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రాధాన్యత అంశాలుగా గుర్తించిన అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయటం కోసం చేస్తున్న ప్రయత్నాలకు రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల ఉద్యోగులు మనస్ఫూర్తిగా నిబద్ధతతో కూడిన సేవలు అందించాలని కోరారు. అదే సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడేందుకు ఎంతో శ్రద్ధతో పని చేస్తారనే విషయం గతంలో రుజువైందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఉద్యోగుల ఆకాంక్షల కనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందనే నమ్మకం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరిలోనూ ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఏపీ ఎన్జీజీవో అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ మన సంఘంలో ప్రభుత్వంలోని అన్ని విభాగాల ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా చేపట్టేలా ప్రణాళికలు వేసుకుంటోందని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి విభాగంలోని ఉద్యోగి రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న ప్రతి పనిని చిత్తశుద్ధితో, నిబద్ధతతో చేయడం ద్వారా భవిష్యత్ చరిత్రలో ఈ తరం ఉద్యోగులకు కూడా ఒక చారిత్రాత్మకమైన గుర్తింపు లభిస్తుందని అన్నారు. గతం ప్రభుత్వ హయాంలో ఉద్యోగులతో ఎంతో అమర్యాదకరంగా వ్యవహరించిన ఘటనలు చూసామన్నారు. అటువంటి దౌర్భాగ్యస్థితి మళ్లీ మళ్లీ ఉద్యోగులు కోరుకోవడం లేదన్నారు. ప్రభుత్వం తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ఉద్యోగుల అందరం నేటి నుంచి సరికొత్త ఒరవడితో రాష్ట్ర అభివృద్ధికి పునరంకితం కావాలని పేర్కొన్నారు. మన జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని ఉద్యోగులు కూడా ఇటువంటి సంకల్పంతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఉద్యోగుల మనోభావాలను గౌరవించి వారి పట్ల ఆదరాభిమానాలు చూపిన వారికే ఉద్యోగులు పట్టం కట్టడం స్వాతంత్ర్యానంతరం ఎన్నో సందర్భాలలో రుజువైన కఠిన సత్యమన్నారు. ఉద్యోగులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత వ్యవధిలో చెల్లించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉద్యోగులందరూ కూడా అవకాశం ఉన్నంత మేరకు సహకరిస్తారని ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. అయితే ఉద్యోగులకు అత్యవసరమైన వైద్య సేవలను సత్వరమే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఉన్న పయ్యావుల కేశవ్ ఆర్థిక అంశాలలో నిష్ణాతులన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం అంశంలో ఆర్థిక మంత్రి సానుకూలమైన వాతావరణాన్ని పెంపొందిస్తారని ఉద్యోగ సంఘాలు ఎంతో నమ్మకంతో ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా మరింత బాధ్యతతో విస్తృత స్థాయిలో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రమేష్, బి.సతీష్ కుమార్, డి. విశ్వనాథ్, ఎం.రాజబాబు, ఎం.నాగేంద్రరావు, శ్రీనివాసరావు, దిలీప్ కుమార్, బి.వి.రమణ, మహిళా విభాగం ప్రతినిధి కె.శివలీల, నగర కార్యవర్గ సభ్యులు సివిఆర్ ప్రసాద్, నజీరుద్దీన్, రాజశేఖర్, వేమూరి ప్రసాద్ తదితరులతో సహా పశ్చిమ కృష్ణలోని వివిధ తాలూకా యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎమ్.నాగార్జునలను పలువురు జెఏసీ నాయకులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అభినందించారు.

# పెన్షన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గునిపే రాజేష్





**విజయవాడ, మేజర్ న్యూస్ :** పెన్షన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గునిపే రాజేష్ కోరారు. ఆదివారం విజయవాడలో గల మనోరమ హోటల్లో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం (361/2020) ఆధ్వర్యంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా 'ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వర ప్రసాద్ (తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు) పాల్గొన్నారు. సభాధ్యక్షులైన రాష్ట్ర అధ్యక్షులు గునిపే రాజేష్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం వార్డ్ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ లకు జీవో నెంబర్ 423 ఇచ్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. గ్రేటు-2 విఆర్ఓ లకు గ్రేడ్ -1 వీఆర్వోలుగా పదోన్నత కల్పించుటకు ఇచ్చిన జీవో నెంబరు 166 ను అమలు పరచలేదు ఏ ప్రభుత్వ ఉద్యోగులకు లేనటువంటి యూనిఫామ్ వ్యవస్థను సచివాలయ ఉద్యోగులకు కల్పించి ప్రభుత్వ ఉద్యోగులు సచివాలయ ఉద్యోగులు వేరువేరని భావన కల్పించడం జరిగింది. ఎనర్జీ అసిస్టెంట్లు విధి నిర్వహణలో ఉండగా 162 మంది మరణించడం జరిగింది వీరికి ఎటువంటి న్యాయం గత ప్రభుత్వం చేయలేదు. మహిళా పోలీసులకు సంబంధించి వీరిని మహిళా సంరక్షణ కార్యదర్శిగా విధుల్లోకి తీసుకున్నారు మరల వీరిని పోలీస్ డిపార్ట్మెంట్లో విలీనం చేస్తున్నామని చెప్పారు. కానీ వీరిలో వయసు రిత్యా ఆరోగ్యరీత్యా మేము హోమ్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహించలేమని చెప్పిన శశి మేరా మీరు నిర్వహించవలసినదేనని చెప్పి ఉన్నారు. గత ప్రభుత్వంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలన్నీ కూడా అపరిష్కృతంగానే మిగిలిపోయినవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలన్నీ కూడా పరిష్కారం అవుతాయని ఆశాభావంతో ఉన్నాము. ఐటీ, కమ్యూనికేషన్ ఇండస్ట్రీస్ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ కి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు అందరి తరపున శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న పెన్షన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులందరినీ కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బి.పాండురంగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాజేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ రాజ్, జాయింట్ సెక్రటరీ శశికళ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల తిరుపతి దేవస్థానంకు గోదానం



**గన్నవరం, జూన్ 30, మేజర్ న్యూస్ :** గన్నవరం ప్రముఖులు మండవ ప్రభాకర రావు తిరుమల తిరుపతి దేవాస్థానమనకు గోదానం చేసిన సందర్భంగా ఆదివారం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆల యం లో జరిగిన పూజా కార్యక్రమానికి గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దే రాంమోహన్, ఆయన సతీమణి కృష్ణా మాజీ జడ్. పి ఛైర్ పర్సన్ గద్దే అనూరాధ ప్రత్యేక అతిదులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమం లో గన్నవరం మండల పార్టీ అధ్యక్షులు జాస్తీ వెంకటేశ్వరరావు, బి. జె.పి రాష్ట్ర నాయకులు చిగురపాటి కుమార స్వామి,కాసరనేని రంగబాబు, పాలడుగు నాని, స్థానిక నాయకులు, కార్య కర్తలు హాజరైనారు.

### "జాస్తి శ్రీధర్‌ను పరామర్శించిన యార్లగడ్డ"

గన్నవరం పట్టణ తెలుగు దేశం అధ్యక్షులు జాస్తి శ్రీధర్ ను గన్నవరం యం.యల్.ఏ యార్లగడ్డ వెంకట్రావు ఆయన స్వగృహం లో పరామర్శించారు. జాస్తి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. యార్లగడ్డ వెంట జాస్తీ వెంకటేశ్వర రావు, మద్దినేని వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సినీ దర్శకుడు మారుతీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ సినీ దర్శకుడు మారుతీ దాసరి ఆదివారం ఉదయం మచిలీపట్నంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రవీంద్ర ఘన విజయం సాధించి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం దక్కించుకోవడం పట్ల మారుతీ హర్షం వ్యక్తం చేశారు. రవీంద్ర నాయకత్వంలో మచిలీపట్నం మరింత అభివృద్ధి సాధించగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## రిపోర్టర్ సుబ్బుకు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇటీవల మాతృ వియోగానికి గురైన మచిలీపట్నం నియోజకవర్గ రిపోర్టర్ కొండేటి సుబ్రహ్మణ్యేశ్వర్ (సుబ్బు)ను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు (బుల్లయ్య) పరామర్శించారు. సుబ్బు తల్లి దుర్గా రాజ్యం (62) మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దుర్గా రాజ్యం పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాతృమూర్తి మృతి తీరని లోటని, ఆ లోటును ఎవ్వరూ పూడ్చలేరన్నారు. ఇటువంటి సమయంలో మనోధైర్యంతో ఉండాలని సుబ్బుకు మంత్రి కొల్లు రవీంద్ర, బుల్లయ్యలు ధైర్యం చెప్పారు. సుబ్బును పరామర్శించిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి తదితరులు ఉన్నారు.

## స్వామి వారి శాంతి కళ్యాణం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్వామి వారి శాంతి కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. మండల పరిధిలోని వేకనూరులో వేంచ్చేసి ఉన్న సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో ఆదివారం ఉషా పద్మిని సమేత సూర్యనారాయణ స్వామివారి శాంతి కళ్యాణం ఆలయ ప్రధాన అర్చకులు దివి నరసింహామూర్తి ఆధ్వర్యంలో పాకలపాటి రాము బ్రహ్మత్వంలో వైభవంగా నిర్వహించారు. సుదీర్ఘ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామి వారి శాంతి కళ్యాణం తిల కించి తీర్ధ అన్నప్రసాదాలను స్వీకరించారు. స్వామి వారి శాంతి కళ్యాణాన్ని పురస్కరించుకుని పాశం జయకృష్ణ, ప్రశాంతి దంపతుల కుమారుడు వైభవ్ కృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో అన్నసంతర్పణ నిర్వహించగా భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త తుంగల వీర వసంతరావు దంపతులు స్వయంగా పర్యవేక్షించారు.

## అర్చక స్వాముల పేరునే భూమి శిస్తు రసీదులు జారీ చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అర్చక స్వాముల పేరున ఆలయ ఇనాం భూములకు భూమి శిస్తు రసీదులు జారీ చేయాలని మంత్రి అనంకు వినతి పత్రం అందించాలని మండలిని కోరారు. ఆదివారం ఎం.ఎల్.ఎ మండలి బుద్ధ ప్రసాద్‌ను స్వగృహంలో అర్చక స్వాములు కలిసి వినతిపత్రం అందచేశారు. రాష్ట్రంలోని దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాల్లో అర్చకుల ఆదీనంలో గల ఆలయ భూములకు అర్చకుల పేరునే భూమి శిస్తు రసీదులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అర్చక సమైఖ్య ప్రతినిధులు దివి రామ కృష్ణమాచార్యులు, వాసుదేవ సీతారామకృష్ణ, కుమారాచార్యులు, బాలకృష్ణాచార్యులు, లక్ష్మీ సారధి, బృందావనం అనంత రామాచార్యులతో కూడిన బృందం, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డికి బుద్ధ ప్రసాద్ ద్వారా వినతి పత్రం సమర్పించారు. అనుభవదారులైన అర్చకులకు భూమి శిస్తు రసీదులు ఇవ్వరాదని, గత ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో ఆలయ భూములపై ఉన్న హక్కులను అర్చకులు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని అర్చక బృందం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తమరు తగు విచారణ నిర్వహించి అర్చకుల ఆధీనంలో ఉన్న సర్వీసు ఇనాం భూములకు అర్చకుల పేరునే భూమి శిస్తు రసీదులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ మంత్రి అనం ను కోరారు. అదేవిధంగా అర్చకులకు అనుభవదారులుగా పట్టాదారు పాసుపుస్తకాలను అర్చకుల పేరిట ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు.

# గత పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్ భవన్





**మంత్రి కొల్లు రవీంద్ర విమర్శ**

**పాడుబడి మూతబడ్డ అంబేద్కర్ భవన్ ని పరిశీలించిన రవీంద్ర**

**శిథిలమైన స్థానంలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలు నిర్మిస్తాం**

**ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సోషల్ వెల్ఫేర్ డీడీకి ఆదేశం**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గత పాలకుల నిర్లక్ష్యానికి గురై పాడుబడిన మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్ లోని అంబేద్కర్ భవన్ ను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సందర్శించారు. నగరంలోని పలు దళిత సంఘాల ప్రతినిధులతో కలిసి శిథిలావస్థకు చేరిన అంబేద్కర్ భవనాన్ని సందర్శించిన రవీంద్ర గత పాలకులు వ్యవహరించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2004లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దళితుల కోసం అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టగా ఆ తర్వాత నిర్వహణ లోపానికి గురైందన్నారు. 2014లో అంబేద్కర్ భవన మరమ్మత్తులకు పూనుకోగా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ భవనాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో గత ఐదేళ్లుగా మూతబడిందన్నారు. అంబేద్కర్ భవన్ పక్కనే కోట్ల రూపాయలతో వైసీపీ కార్యాలయ భవన నిర్మాణంపై పెట్టిన దృష్టిలో కొంతైనా అంబేద్కర్ భవనంపై చూపలేదని మాజీ మంత్రి పేర్ని నానిపై మంత్రి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం దళిత సంఘాలకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే అంబేద్కర్ భవన్ స్థానంలో ఆధునాతన సౌకర్యాలతో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాలును నిర్మిస్తామని కొల్లు రవీంద్ర తెలిపారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం



**చల్లపల్లి, జూన్ 30, మేజర్ న్యూస్ :** స్థానిక నారాయణ రావు నగర్ కాలనీ లోని ఎస్టీ ప్రాంతంలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన గరికపాటి యశోద కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబా బ్రాంచ్ ఆధ్వర్యంలో సహాయం చేశారు. తహసీల్దార్ బి. సుమతి ఆదేశాలతో ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ అధ్యక్షులు నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ఉపాధ్యక్షుడు పేరం మదుసూధనరెడ్డి, కోశాధికారి ఎండి. ఎకె.జిలానీ, సభ్యులు ఆకురాతి హరిప్రసాద్, బళ్లా మదుసూధనరావులు బాధితులకు రెడ్ క్రాస్ కిట్, టార్పాలిన్, బియ్యంలను అందచేశారు.

## అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



**పెనుగంచిప్రోలు జూన్ 30 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవార్ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేయగా ఆలయ కార్య నిర్వహణ అధికారి రమేష్ నాయుడు దుష్యాలుతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవ రావు. జనసేన నాయకులు లగడపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హస్త కళాకారులను ప్రోత్సహించి మార్కెట్ సౌకర్యం కల్పిస్తాం






**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** చేతి వృత్తి కళాకారులను తప్పకుండా ప్రోత్సహిస్తామని వారు తయారు చేసిన ఉత్పత్తుల అమ్మకాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలంగాణ గోల్కొండ చేతివృత్తుల కార్పొరేషన్ ఎండిగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘాల సమైక్య హ్యాండ్లూమ్, తెలంగాణ గోల్కొండ హ్యాండ్ క్రాఫ్ట్ కు శైలజా రామయ్య ప్రిన్సిపల్ సెక్రటరీగా, ఎండిగా బాధ్యతలు చేపట్టి ఆ శాఖలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి సమర్థులైన ఉన్నతాధికారిణిగా తెలంగాణ ప్రభుత్వం భావించి ఆ బాధ్యతలను ఆమెకు అప్పగించింది. గతంలో శైలజా రామయ్యర్ ఈ శాఖలకు ఎండీగా పనిచేసే ఉత్తమ ఫలితాలను సాధించి అందరి మన్నలను పొందారు. ముఖ్యంగా వృత్తి కళాకారులను ప్రోత్సహించి పనులు కల్పించి వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీశారు. మార్కెట్ సౌకర్యం వెసులుబాటు ఏర్పాటు చేశారు. షో రూమ్లలో వారి ఉత్పత్తుల అమ్మకాలకు అవకాశం కల్పించారు. నైపుణ్య కళాకారులను గుర్తించి ప్రతి సంవత్సరం ప్రభుత్వం పక్షాన వారికి పెద్ద ఎత్తున సన్మానం చేసి నగదుతో గౌరవిస్తున్నారు. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న పోచంపల్లి, నారాయణ పేట చీరలు, డ్రెస్ మెటీరియల్స్, సిద్దిపేట, గొల్లభామ చీరలు, వెండి వస్తువులు, నిర్మల్ పెయింటింగ్స్, బిద్రి బ్రాస్, బ్రాంజ్, కొయ్య వస్తువులు, గంధపు ఉత్పత్తులు, గద్వాల్, మహాదేవపూర్ చీరలు, లక్క ఇలా ఎన్నో రకాల ఉత్పత్తులతో పాటు ఇతర రాష్ట్రాల్లో పేరికగన్న ఉత్పత్తులను కూడా తెలంగాణలో మార్కెట్ సౌకర్యం శైలజా రామయ్యర్ కల్పిస్తున్నారు. ఆమె మరోసారి ఈ శాఖలకు ప్రిన్సిపల్ సెక్రటరీగా రావడం పట్ల ఉద్యోగుల్లో ఉత్పత్తిదారుల్లో, యజమానుల్లో, కార్మికుల్లో అమితమైన ఆనందం కలిగించింది. శైలజా రామయ్య బాధ్యతలు చేపట్టడానికి గోల్కొండ హ్యాండీక్రాఫ్టుకు వచ్చినప్పుడు అఖండ స్వాగతం పలికారు. ఆ శాఖలో పని చేస్తున్న వారందరితో తెలంగాణలోని అనేక మంది స్వయంగా వచ్చి ఆమె పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శైలజా రామయ్య కేక్ కట్ చెయ్యగా బొకేలతో, దండలతో, దుశ్యాలువులతో సత్కరించారు. అలా సత్కరించిన వారిలో గోల్కొండ హ్యాండీక్రాఫ్ట్ మేనేజర్ మసూద్, నాగేశ్వరరావు, గాయత్రి, ఫణి, ఉషారాణి, మణి కుమారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలజా రామయ్యర్ మాట్లాడుతూ చేనేత తో పాటు అన్ని వృత్తుదారులను ప్రోత్సహించడానికి అన్ని వేళల్లో పనులు కల్పిస్తామన్నారు. అందరూ కష్టించి పని చేసి పేరు తీసుకురావాలన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ సారథికి జాతీయ పురస్కారం




**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చేతులమీదుగా అవార్డు అందుకున్న ఎన్టీఆర్ జిల్లా పూర్వ కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు**

**ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక అమల్లో జిల్లాను అత్యున్నత స్థానంలో నిలబెట్టినందుకు దక్కిన గౌరవం**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 30, మేజర్ న్యూస్ :** నేటి బాలలే భావి భారత సారథులు... అలాంటి బాలల హక్కుల సంరక్షణలో గత రెండేళ్లలో విశేష కృషి చేసి ఎన్టీఆర్ జిల్లాను అత్యుత్తమ ప్రగతి సాధించిన జిల్లాగా నిలిపినందుకు అప్పటి కలెక్టర్ ఎస్.ఢిల్లీరావుకు జాతీయస్థాయి పురస్కారం లభించింది. ఆదివారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చేతులమీదుగా ఢిల్లీరావు అవార్డు అందుకున్నారు. రేపటి పౌరులైన బాలల భవితవ్యానికి హక్కుల సంరక్షణతో బంగారు బాటలు వేయడంలో చిత్తశుద్ధితో చేసిన కృషి భేష్ అంటూ ప్రశంసలు అందుకున్నారు. నిత్య నూతనంగా, వినూత్నంగా... మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాను అడ్డుకోవడంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తూ, చిన్నారులు చెడు అలవాట్లవైపు మళ్లకుండా వినూత్న కార్యక్రమాలు అమలుచేయడంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా గత రెండేళ్లలో ఢిల్లీరావు విశేష కృషిచేశారు. ఎన్‌సీపీసీఆర్, ఎన్‌సీబీల ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక (జేపీపీ) అమల్లోనూ తనదైన ముద్ర వేశారు. ఎప్పటికప్పుడు వినూత్నంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లి.. మెరుగైన ఫలితాలు సాధించారు. పోలీస్, ఐసీడీఎస్ వంటి సమన్వయ శాఖలు.. చైల్డ్‌లైన్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, నవజీవన్ బాలభవన్, సంయుక్త ఫౌండేషన్లు వంటి స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థల సమష్టి భాగస్వామ్యంతో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపారు. చిన్నారులు చెడుదోవ పడితే అది దేశ భవితకు పెను విపత్తు అని గుర్తించి.. చిన్నారులు మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలు ఉచ్చులో చిక్కుకోకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై చైతన్య కార్యక్రమాలను ముందుండి నడిపించారు. అంతేకాదు.. లైంగిక వేధింపులపై అవగాహన కల్పిస్తూ.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడుతూ బాల్య వివాహాలను అరికట్టడంలో సఫలీకృతులయ్యారు. మాదకద్రవ్యాల వినియోగంతో ఎదురయ్యే సమస్యలపై ప్రత్యేకంగా లఘు చిత్రాలను రూపొందించడం, వీధి నాటికలు, ర్యాలీలు, వైద్య శిబిరాలతో పాటు విస్తృత స్థాయిలో గోడ పత్రికలు, కరపత్రికలను రూపొందించి పాఠశాలలు, కళాశాలలతో పాటు సమాజంలోని వివిధ వర్గాలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయదారులకు కళ్లెం వేసేందుకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లూ సత్ఫలితాలిచ్చాయి. మాదకద్రవ్యాల వినియోగం పరంగా గుర్తించిన హై రిస్క్ ప్రాంతాలపై డేగ కన్ను పెట్టి, మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని డీ అడిక్షన్ కేంద్రానికి పంపి కౌన్సెలింగ్ నిర్వహించడంతోపాటు మాదకద్రవ్యాల అలవాటును విడనాడేలా చేయడంలోనూ చేసిన కృషికి ఢిల్లీరావుకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ జాతీయ స్థాయి గుర్తింపు సాధించడంలో సహాయ సహకారాలు, భాగస్వామ్యం అందించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా పూర్వ కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు.



## సీనియర్ నేత అన్నపరెడ్డికి ఘన సత్కారం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సీనియర్ నేత, అవనిగడ్డ ప్రముఖులు, మాజీ సమితి అధ్యక్షులు అన్నపరెడ్డి సత్యనారాయణను ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ దుసాలువాతో ఘనంగా సత్కరించారు. మండలి బుద్ధప్రసాద్ 4 వ సారి కూటమి తరుపున జనసేన అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భంగా అన్నపరెడ్డి సత్యనారాయణ ఇంటికి బుద్ధప్రసాద్ వెళ్లి ఆయన యొక్క యోగక్షేమాలు తెలుసుకుని సత్కరించారు. ఆయన వెంట మాజీ ఎం.పి.టి.సి అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, మాజీ లంకమ్మ అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యులు అన్నపరెడ్డి కృష్ణ, అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, పసుపులేటి లాల్ కృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మండలికి వైఖానాస సంఘం అభినందనలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్‌కు వైఖానాస సంఘం అభినందనలు తెలిపారు. మండలి బుద్ధప్రసాద్‌ను దివి తాలుకా వైఖానాస సంఘ సభ్యులు ఆదివారం ఆయన స్వగృహంలో కలిసి వేద ఆశీస్సులు అందచేశారు. బార్లపూడి గ్రామానికి చెందిన ఆగమ పండితులు దివి రామకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో సభ్యులు బృందం మండలిని దుసాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా దివి వంశీయుల చరిత్రను, వంశ వృక్షాన్ని రూపొందిస్తున్నట్లు మండలికి వివరిస్తూ, తమరు ముందుమాట రాయాలని కోరగా బుద్ధప్రసాద్ అంగీకరించారు. దివి వంశం భావదేవరపల్లిలో ఉద్భవించి దివి గోపాలాచార్యులు, దివి నరసింహాచార్యులు వంటి ప్రముఖులు దేశంలో పలు ప్రాంతాల్లో అందించిన వైద్య, సాహిత్య సేవలను వివరిస్తూ రాయడం అభినందనీయం అని మండలి పేర్కొన్నారు.

## గుండె ఎముకల వ్యాధుల మెగా వైద్య శిబిరం



**ఇబ్రహీంపట్నం, జూన్30, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ ట్రామా సెంటర్‌లో డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ ట్రామా సెంటర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం గుండె, ఎముకల వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి డాక్టర్ మామిడి సీతారామారావు (ఎంబిబిఎస్, డిఎన్బి సర్జన్) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం నాయకులు జంపాల సీతారామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ ట్రామా సెంటర్ ఇబ్రహీంపట్నం వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం లోని సేవల్ని ప్రజలందరూ ఉపయోగించు కోవాల్సిందిగా కోరారు. డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పట్ల కామేశ్వరరావు, వేద ప్రజాసంఘాల నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ మామిడి రత్నమోహన్‌రావు, డాక్టర్ తబీష్ సయ్యద్ రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈసీజీ ఆర్బిఎస్, క్రియేటిన్ హెచ్చిఎబిసి ఎక్సరే ఆర్ఎండి తదితర వైద్య పరీక్షలు 100 మంది కి పైగా చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె పల్లవి, ఎస్ పూర్ణిమ, శ్రావ్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యతోనే సమాజంలో రాణింపు

**రామచంద్రాపురంలో ఘనంగా మోదుమూడి శ్రీహరి 25 వ వర్ధంతి**

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విద్యతోనే సమాజంలో రాణింపు ఉంటుందని, విద్యార్థి దశలో విద్యను క్రమశిక్షణతోనే, అభ్యసించాలని మచిలీపట్నంకు చెందిన ప్రముఖ వైద్యులు కుప్ప రామస్వామి శాస్త్రి చెప్పారు. మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ప్రముఖ ఉద్యమ నేత దివంగత మోదుమూడి శ్రీహరిరావు 25వ వర్ధంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డా౹౹ రామస్వామి శాస్త్రి పాల్గొని శ్రీహరి రావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. విద్యతో పాటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శ్రీహరిరావు కుటుంబ సభ్యులు గ్రామంలో 10 వ తరగతి, ఇంటర్‌లో మొదటి, రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు డా౹౹ రామస్వామి శాస్త్రి నగదు పారితోషకాలను అందచేశారు. 10 వ తరగతి, ఇంటర్‌లో మొదటి స్థానంలో విద్యార్థి 6 వేలు, రెండవ స్థానంలో విద్యార్థులకు 3 వేల రూపాయల చొప్పున నలుగురు విద్యార్థులకు అందచేశారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయానికి శ్రీహరిరావు



పేరిన ఒక్కొక్క సిమెంట్ బల్ల 3 వేల రూపాయల చొప్పున 4 బల్లలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాకా నాగ రమేష్, ఉపసర్పంచ్ బచ్చు ఆంజనేయులతో పాటు కుటుంబ సభ్యులు, యల్లా ప్రగడ రవి కుమార్, మురళీ కృష్ణ, దాలిపర్తి కృష్ణమూర్తి, నెలబాలుడు, ఎం చెన్నకేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు గృహోపకరణాలు దగ్ధం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పిడుగు పాటు పడటంతో విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా లక్ష రూపాయల విలువ గల గృహోపకరణాలు దగ్ధం అయ్యాయి. అవనిగడ్డ సివారు మండలీపురంలో శనివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడగా పిడుగు పాటుకు అప్పికట్ల నాగేంద్ర చెందిన గృహంలోని గృహోపకరణాలు కాలి బుడిద అయ్యాయి. సమాచారం అందుకున్న ఫైర్ స్టేషన్ అధికారి పి.ఎస్.వి.వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది, సంఘటన స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేయగా మూడు లక్షల రూపాయల విలువ గల సమాగ్రిలో 2 లక్షల రూపాయల విలువ గల సామాగ్రిని కాపాడగా, లక్ష రూపాయల విలువ గల సామాగ్రి కాలి బూడిద అయ్యిందని అధికారి పి.ఎస్.వి.వి ప్రసాద్ తెలిపారు.

## ఘనంగా రాఘవేంద్రరరావు జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గ్రామ యువనాయకుడు సింహాద్రి రాఘవేంద్రరరావు, కొండవీటి సుదీర్ బాబుల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాఘవేంద్రరరావు, సుదీర్ బాబు ల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అర్ధరాత్రి అవనిగడ్డ సివారు బందలాయిచెరువులో భారీ కేక్‌ను అభిమానులు ఏర్పాటు చేయగా రాఘవేంద్రరరావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని రాఘవేంద్రరరావు, సుదీర్ బాబులకు శుభాకాంక్షలు తెలిపారు.



## మద్దులమ్మ తల్లికి ముస్లిం గంట బహుకరణ

**కంచికచర్ల జూన్ 30 మేజర్ న్యూస్ :** భక్తికి కుల మతాలు అడ్డు కాదని ఆదివారం జరిగిన శ్రీ మద్దులమ్మ తల్లికి వరద పాశం కార్యక్రమంలో తేటతెల్లమైంది. కంచికచర్లకు చెందిన ఒక ముస్లిం కుటుంబం అమ్మవారికి 10 కేజీల గంటను బహూకరించి భక్తిని చాటుకున్నారు. దేశంలో కుల మతాల ముసుగున కొందరు రాజకీయాలు చేస్తుండగా సామాన్య ప్రజలు మాత్రం ప్రజలందరూ ఒకటి దేవుళ్ళందరూ ఒకటే అనే స్ఫూర్తిని ఈ ముస్లిం కుటుంబం ప్రదర్శించింది. షేక్ మహమ్మద్ కుటుంబ సభ్యులు అమ్మవారిపై ఉన్న భక్తితో కంచుగంటను బహుకరించటం అందరిని ఆకర్షించింది. దీంతో దేవాలయాన్ని సందర్శించిన పలువురు ముస్లిం కుటుంబ సభ్యులను ప్రశంసించారు..

## దుర్గమ్మ ఆగ్రహంతో వైసీపీకి అధికారం దూరం

**రాష్ట్రంలో రాక్షసుడి రాక్షస పాలన పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లేఖ**



**నందిగామ, జనవరి 30, మేజర్ న్యూస్:**గత ఐదేళ్ళలో పేరుకు ప్రజా పాలన.. కానీ చేసింది మాత్రం ప్రజల సొమ్మును దోచుకోవడం.. అని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఆదివారం నందిగామ పట్టణం 16వ వార్డులో శ్రీ కనకదుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, వైసీపీ పార్టీ అవసరాల కోసం ప్రభుత్వ భూములను చవకగా కొట్టేసి.. నిబంధనలు పాటించకుండా పార్టీ కార్యాలయాలను నిర్మాణం చేయడం.. ఇది గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాపాలన మాటున జరిగిందని మండిపడ్డారు. దుర్గమ్మ ఆగ్రహంతో వైసీపీకి అధికారం దూరమై, రాష్ట్రంలో రాక్షసుడి రాక్షస పాలన పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పట్టణ పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం




**నందిగామ, జూన్ 30, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవము. రైతు పేట శ్రీ రామకృష్ణ ప్లాజాలో. అధ్యక్షులుగా. మందడపు సీతారామయ్య. కార్యదర్శి. డాక్టర్ కే లక్ష్మీకాంత్. కోశాధికారి మాలెంపాటి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మల్టిపుల్ కౌన్సిల్ చైర్మను దామర్ల శాంతి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ 2024. 25 సంవత్సరకాలం పేద ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు చేస్తామని లయన్స్ క్లబ్ విధివిధానాలను అనుసరించి సర్వీస్ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో. లయన్ ఎర్రం రెడ్డి గాంధీ లయన్ తోర్లికొండ సీతారామయ్య. పులిపాటి శ్రీనివాస్. కాపారవీంద్రనాథ్. గోపు సుబ్రహ్మణ్యం. రామిరెడ్డి శ్రీధర్ తదితర లయన్స్ సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం





మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మంచి చేతివ్రాత విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. చేతివ్రాత శిక్షణ తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఆదివారం మధ్యాహ్నం స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేసారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రోత్సాహంతో అమ్మఒడి హ్యాండ్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ విజయవాడ వారి ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని ఎస్ వి పబ్లిక్ స్కూల్లో 835 మంది విద్యార్థులు, పామర్రులో ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 120 మంది 1 నుండి 10 తరగతుల విద్యార్థులకు మే నెలలో ఉచిత చేతివ్రాత శిక్షణ తరగతులు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన 150 మంది విద్యార్థులకు కలెక్టర్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. విద్యార్థుల చేతివ్రాత ప్రతులను ఆయన స్వయంగా పరిశీలించి, తక్కువ వ్యవధిలోనే అభివృద్ధి చేసుకున్నారని విద్యార్థులతో పాటు శిక్షకులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలవిద్య దశలోనే విద్యార్థులు మంచి చేతివ్రాతను అభివృద్ధి చేసుకోవాలని, తద్వారా మంచి మార్కులు పొందేందుకు బాటలు ఏర్పరచుకోవాలన్నారు. చేతివ్రాత వేగంగా రాయడంతో పాటు అర్థవంతంగా, ఆకర్షణీయంగా ఉండాలని సూచించారు. కేవలం 15 రోజుల్లో మంచి చేతిరాతను అభివృద్ధి చేసుకున్నారని, ఇదే స్ఫూర్తితో ఇతర అంశాలను నేర్చుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ప్రతి విద్యార్థి, విద్యార్థినికి ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారిణి తాహెరా సుల్తానా, అమ్మఒడి హ్యాండ్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ నిపుణులు భువనచంద్ర, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యాడ్ బ్లూ మొబైల్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత






**ఇబ్రహీంపట్నం, జూన్30, మేజర్ న్యూస్ :** వాహనాల నుంచి వెలువడే కాలుష్య నియంత్రణకు ఎకో బ్లూ ట్రేడ్ మార్క్ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ ను వినియోగించాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామంలో ఎకో బ్లూ ట్రేడ్ మార్క్ యాడ్ బ్లూ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డి.ఇ.ఎఫ్) మొబైల్ వాహనాన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ వారి వాహనాల్లో డి.ఇ.ఎఫ్ ద్రావణాన్ని వినియోగించాలని కోరారు. వాహనాల నుంచి వెలువడే నైట్రోజన్ ఆక్సైడ్స్ (ఎన్.ఒ.ఎక్స్) వల్ల వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. వాహనం నుంచి కాలుష్యం వెదజల్లే ఎస్.సి.ఆర్ (సెలెక్టివ్ క్యాటిలైట్ రిడక్షన్) వద్ద డి.ఇ.ఎఫ్ ద్రావణాన్ని స్ప్రే చేయడంతో నైట్రోజన్ ఆక్సైడ్స్ అనే విషవాయువు వాటర్ వ్యాపర్, నైట్రోజన్ గా విడిపోయి కాలుష్యం చాలావరకు తగ్గిపోతుంది. వాహన చోదకులు డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ ను వినియోగించి వాయు కాలుష్యాన్ని నియంత్రించాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మైత్రి వేణుకుమార్ సేవలు అనన్య సామాన్యం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మైత్రి వేణు కుమార్ సేవలు అనన్యసామాన్యమని, బెల్ కంపెనీలో ఉన్నతోద్యోగిగా ఆదివారం పదవీ విరమణ చేస్తున్న కేసాని వేణు కుమార్ సేవల్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) కొనియాడారు. వేణు కుమార్ మైత్రి ఫౌండేషన్ ద్వారా గత రెండు సంవత్సరాలుగా పేదల, అన్నార్తుల, వృద్ధుల, వికలాంగుల, పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ మైత్రి ఫౌండేషన్ సంస్థకు అధ్యక్షులుగా కొనసాగుతున్నారని, తనకు అత్యంత ఆత్మీయుడే కాక దగ్గర బంధువు కూడా అని బుల్లయ్య అన్నారు. వృత్తిరీత్యా బెల్ కంపెనీలో దాదాపు 37 సంవత్సరాలు ఉత్తమ సేవలందించి, నేడు పదవి విరమణ చేస్తున్నారని, వేణు కుమార్ ఇక నుండి పూర్తిగా మైత్రి ఫౌండేషన్ సేవలో తరించాలని ఆకాంక్షించారు. మైత్రి సంస్థ ద్వారా ఇప్పటికీ గడచిన రెండు సంవత్సరాలలో 400 ఈవెంట్లు పూర్తి చేశారని ఇది సామాన్యమైన విషయం కాదని, అన్నారు. బెల్ కంపెనీ అడిషనల్ జనరల్ మేనేజర్ సురేష్ బాబు మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో చిత్తశుద్ధితో దీక్షా దక్షతలతో వేణు కుమార్ పనిచేస్తారని, అలాంటి ఉద్యోగి పదవీ విరమణ చేసి వెళ్లడం తమ బెల్ కంపెనీకి బాధాకరమైన విషయమైనా ప్రభుత్వ ఉద్యోగి 60 సంవత్సరాలు నిండిన తర్వాత పదవీ విరమణ చేయడం సర్వసాధారణమైన విషయమని, వారు భావి జీవితం, భవ్యంగా, దివ్యంగా తాను ఎంచుకున్న మైత్రి ఫౌండేషన్ సంస్థ ద్వారా సేవలను మరింత విస్తృత పరచాలని అన్నారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు పాత్రికేయులు చందమామ బాబు మాట్లాడుతూ మైత్రి ఫౌండేషన్ ద్వారానే కాక వేణు కుమార్ తనకు చిరకాల మిత్రులని సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటారని, బెల్ కంపెనీలో అంచలంచెలుగా ఎదుగుతూ తన వృత్తి పట్ల నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి పదవి విరమణ చేస్తున్నారని, ఇకనుండి తన ప్రవృత్తి అయిన మైత్రి ఫౌండేషన్ ద్వారా వారి సేవలను మరింత విస్తృతపరచాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాత్రికేయులు వక్కలంక వెంకట రామకృష్ణ మాట్లాడుతూ మైత్రి ఫౌండేషన్ వేణు తమ సంస్థ సేవల ద్వారా బహుళ ప్రచారం పొందారని, బెల్ కంపెనీలో ఉద్యోగిగా పదవీ విరమణ చేసినా, రేపటినుండి మైత్రి సంస్థ ద్వారా వేణు కుమార్ తన సేవల్ని మరింత విస్తృత పరుస్తూ పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆకాంక్షించారు. ఉత్సాహంలో వారి వయస్సు 3 పదులే అని, అన్నారు. వారి గదిలాగానే వారి మది కూడా విశాలమైనదని, మరిన్ని సేవలతో రాణించాలని ఆకాంక్షించారు. బెల్ కంపెనీ ఉద్యోగులు, మైత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు వేణు కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టార్ కాలేజ్ డైరెక్టర్, శ్రీరామ్ యోగా గురువు శ్రీనివాసరావు, మైత్రి రాధాకృష్ణ, వరప్రసాద్ మైత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున వేణు కుమార్ అభిమానులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా కృషిచేయాలి

## జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 30, మేజర్ న్యూస్ :** జులై 1, సోమవారం ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారులకు ఇళ్ల వద్దే అందించే ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు. ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద చేపట్టే సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సృజన ఆదివారం డీఆర్‌డీఏ పీడీ, ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జులై 1వ తేదీ ఉదయం ఆరు గంటలకు పెన్షన్ పంపిణీని ప్రారంభించి.. ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలన్నారు. లబ్ధిదారుల సామాజిక భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెన్షన్ మొత్తాన్ని ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఉదయం ఆరు గంటలకు పంపిణీని ప్రారంభించి.. తొలిరోజే 100 శాతం పంపిణీ పూర్తిచేసేలా కృషిచేయాలన్నారు. గౌరవ ప్రజాప్రతినిధులకు ముందుగా సమాచారమిచ్చి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. జిల్లాలో 2,35,477 మంది పెన్షన్‌దారులకు రూ. 160.53 కోట్ల మేర మొత్తాన్ని అందించాల్సి ఉందని... ప్రతి 50 మంది లబ్ధిదారులకు ఒకరు చొప్పున గ్రామ, వార్డు సచివాలయ, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. ఎ.కొండూరు మండలంలో 7,524 పెన్షన్లు, చందర్లపాడులో 10,086, జి.కొండూరులో 8,771, గంపలగూడెంలో 11,631, ఇబ్రహీపట్నంలో 4,879, జగ్గయ్యపేట (అర్బన్)లో 4,935, జగ్గయ్యపేటలో 10,373, కంచికచర్లలో 10,438, కొండపల్లి (అర్బన్)లో 5,322, మైలవరంలో 9,775, నందిగామలో 8,090, నందిగామ (అర్బన్)లో 4,308, పెనుగంచిప్రోలులో 8,620, రెడ్డి గూడెంలో 7,328, తిరువూరులో 6,899, తిరువూరు (అర్బన్)లో 3,442, వత్సవా యిలో 9,763, వీరుల్లపాడులో 8,886, విజయవాడ (అర్బన్)లో 68,730, విజయవాడ రూరల్‌లో 17,328, విస్సన్నపేట మండలంలో 8,349 పెన్షన్లు ఉన్నట్లు వివరించారు. లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేఖను అందించడంతో పాటు ఎకనాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

**జూలై 1వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**

జూలై 1వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా.జి.సృజన ఆ ప్రకటనలో కోరారు.

# టీడీపీ రాష్ట్ర నూతన అధ్యక్షులు పల్లాకు సత్కారం

**ఇబ్రహీంపట్నం, జూన్30, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు గా నియామకమైన పల్లా శ్రీనివాసరావు ఆదివారం గుంటుపల్లి వచ్చారు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యేను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, షేక్ ఇమ్రాన్, నాగుల్ మీరా, షేక్ అహ్మద్, షేక్ నాగుల్ మీరా, షేక్ మున్ని, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంత ఎదిగినా ఒదిగిన వారికే ప్రజలలో, సంఘంలో గుర్తింపు



**గన్నవరం, జూన్ 30, మేజర్ న్యూస్ :** జీవితంలో ఎంత ఎదిగినా ఒదిగిన వారికే ప్రజలలో, సంఘంలో గుర్తింపు వస్తుందని, అలాంటి గుర్తింపు పొందిన వారిలో కొంగా మాణిక్యాలరావు ఒకరని చెప్పడంలో అతిశయోక్తి లేదని పలువురు వక్తలు కొని యాడారు. ఆదివారం గన్నవరం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఎస్ ఎ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు కే. మాణిక్యాలరావు ఉద్యోగ విరమణ సందర్భంగా రాయ నగర్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అభినందన సభకు మాజీ ఎమ్మెల్సీ బి. నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కేఎస్. లక్ష్మణ రావు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు, యుటిఎఫ్ కోశాధికారి మరీదు వరప్రసాద్, బాపులపాడు ఎంఈఓ సురేష్ కుమార్, ఉంగుటూరు ఎంఈఓ సాంబశివరావు, మాజీ ఎంఈఓ జయబాబు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు గొట్టం రవిబాబు, నాయకులు ప్రసాద్, బాలోత్సవం నాయకులు గన్నె వెంకట్రావు, కర్రా పరప్రసాద్, సామాజిక వేత్త డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్, వికేఆర్ కళాశాల మాజీ అధ్యాపకులు టివి. సుబ్బారావు, గన్నవరం బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఝాన్సీ లక్ష్మి, ఆత్కూరు జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం కెవిబికే. సుధాకర్, రిటైర్డ్ పి. ఇ. టి. టిఎస్ఆర్కే ప్రసాద్, పిల్లల తల్లిదండ్రులు మాణిక్యాలరావు దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మెమొంటోతో సత్కరించారు. మాణిక్యాలరావు గురువులకు సత్కారం చేశారు. అనంతరం లక్ష్మణరావు, వక్తలు.. మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి మణిహారం మాణిక్యాలరావు అని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. సైన్స్ ప్రయోగాలను రాష్ట్రా, జాతీయస్థాయిలో ప్రదర్శించి అనేక ఉత్తమ అవార్డులు అందుకున్నారని తెలిపారు. చివరిగా బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని, విద్య అందరికీ అందాలని తపించి, పాఠశాలలో పిల్లలను పవిత్రంగా తీర్చిదిద్ది ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య వారధిగా పనిచేసిన మాణిక్యాలరావుకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. మాణిక్యాలరావు మాట్లాడుతూ.. 34 ఏళ్ల పాటు దీర్ఘంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఉద్యోగ విరమణ తర్వాత రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై పని చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గొల్లనపల్లి హైస్కూల్ హెచ్ఎం. జగదీశ్వరరావు కార్యక్రమం సంధాన కర్తక వ్యవహరించారు.




## రాష్ట్రంలో సుపరిపాలనకు శ్రీకారం

**ప్రజాభీష్టానికి అనుగుణంగా చంద్రబాబు పాలన**

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**మునగచర్ల - విజయవాడ ఇంద్రకీలాద్రి కి పాదయాత్ర**

**మొక్కులు తీర్చుకున్న టీడీపీ శ్రేణులు, మహిళలు**

**నందిగామ, జనవరి 30, మేజర్ న్యూస్:** చంద్రబాబు ముఖ్యమంత్రిగా, తంగిరాల సౌమ్య ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు గాను మండల టీడీపీ శ్రేణులు ఆదివారం మొక్కులు తీర్చుకున్నారు. మండల టీడీపీ నేతలు, మహిళలు మునగచర్ల గ్రామం నుండి విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి, కనకదుర్గమ్మ దర్శించుకునేందుకు పాదయాత్రగా బయలుదేరారు. కాగా, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారితో పాటు కలసి కొంతమేర పాదయాత్ర నిర్వహించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, ప్రజలకు అభివద్ధి, సంక్షేమం అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు, మనో భీష్టానికి అనుగుణంగా సీఎం చంద్ర బాబు, తాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ బాధ్యతలు చేపట్టిన తొలిరోజే 5 జీవోలపై సంతకం చేశారన్నారు. రాష్ట్రానికి శనిలా దాపురించిన వైసీపీ ఐదేళ్లలో సాగించిన అరాచక, తిరోగమన పాలన దిశను పురోగమనంలోకి చంద్రబాబు తొలిరోజే మార్చారని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగుతోందని తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుజల్లులలో మద్దులమ్మ తల్లికి ఘనంగా వరద పాశం

**పాహిమాం తల్లి పాహిమాం భక్తుల నీరాజనాలు**



**కంచికచర్ల జూన్ 30 మేజర్ న్యూస్ :** మండలంలోని గొట్టుముక్కల అడవిలో వేంచేసి ఉన్న వర్ష ప్రదాయిని శ్రీ మద్దులమ్మ తల్లికి గొట్టుముక్కల గ్రామ ప్రజలు పాహిమాం తల్లి పాహిమాం అనే నీరాజనాలతో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వర్షం కురవాలనే సంకల్పంతో వరద పాశం పోశారు. ముందుగా శ్రీ మద్దులమ్మ తల్లి దేవాలయం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంచికచర్ల గ్రామానికి షేక్ మహమ్మద్ దేవాలయానికి 10 కేజీల గంటను గుడికి బహూకరించారు. అమ్మవారి వరద పాశం కార్యక్రమానికి గొట్టుముక్కల నుండే కాక చిరుజల్లులు పడుతున్న నరసింహారావు పాలెం, కంచికచర్ల, పరిటాల, నక్కలం పేట, మూలపాడు గ్రామాల నుండి వేలదిమంది భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు భారీ గా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# కమ్యూనిస్టు పార్టీలు బలహీనపడితే పౌరహక్కులకు భంగం



### సీపీఐ రాష్ట్ర నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య మేకా సీతారామయ్య శతజయంతి సభ

చల్లపల్లి, మేజర్ న్యూస్ జూన్ 30 : కమ్యూనిస్టు పార్టీలు బలహీనపడితే పౌర హక్కులకు భంగం కలిగే ప్రమాదం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. చల్లపల్లి మండలం మేకావారిపాలెంకు చెందిన కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, జనంమెచ్చిన కమ్యూనిస్టుగా పేరుపొందిన మేకా సీతారామయ్య శతజయంతి సభ స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈశ్వరయ్య మాట్లాడుతూ, కమ్యూనిస్టులు మరణించినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు బతికినంతకాలం ప్రజలే తమ ఆస్థిగా బతుకుతారన్నారు. ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన నిలబడిపోరాడేది కమ్యూనిస్టులేననీ, అలాంటి కోవకు చెందినవారిలో మేకా సీతారామయ్య ఒకరన్నారు. సీతారామయ్య మన మధ్యన లేకపోయినా ఆయన చేసిన పోరాటాల రూపంలో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉంటారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు, ఎందరో నాయకులు ఉవ్వెత్తున కొనసాగించిన ఎర్రజెండా ఉద్యమాల వారసులు మేకా సీతారామయ్య అని కొనియాడారు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు కమ్యూనిస్టు పార్టీలను ఆదరించి చట్టసభలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ సీనియర్ నాయకులు మాలెంపాటి కాంచనరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, రాష్ట్ర నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, వెలగపూడి ఆజాద్, రైతునాయకులు చంద్ర ప్రసాద్, ప్రజానాట్యమండలి నేత ఆర్. పిచ్చియ్య, విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్బాబు, చెరుకు శ్రీనివాసరావు, పైడిపాముల గురుప్రసాద్, సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ మేకా రమేష్, మల్లుపెద్ది రత్నకుమారి, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రామారావు, సీతారామయ్య కుమారులు మేకా నరసింహారావు, మేకా రామారావులు ప్రసంగించారు.



### ఈఎస్ఐ పరిశుద్ధ పౌలు దేవాలయ వార్షికోత్సవ మహోత్సవము

నందిగామ, జూన్ 30, మేజర్ న్యూస్: మండలంలోని కేతవీరునిపాడులో ఆదివారం సిఎస్ఐ పరిశుద్ధ పౌలు దేవాలయ మొదటి వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఆలయ ప్రతిష్ఠాపకులు కృష్ణా గోదావరి అధ్యక్ష ఖండ బిషప్ తండ్రి గౌ. ది రైట్ రేవ డాఎం తంటేపూడి జార్జి కొర్నేలియాస్, స్త్రీల మైత్రి అధ్యక్షురాలు, డాక్టర్ బి జాషువా కుమారి తల్లి తో కలిసి తంగిరాల సౌమ్య సిఎస్ఐ పరిశుద్ధ పౌలు దేవాలయంలో తంగిరాల సౌమ్య ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక నేతలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### కన్నులపండువగా కళ్యాణ మహోత్సవం.

ఇబ్రహీంపట్నం, జూన్ 30, మేజర్ న్యూస్ : ఇబ్రహీంపట్నం మండలం కాచవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతా లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ కోదండరామ చంద్రస్వామి వారి దేవస్థాన ప్రథమ వార్షిక మహోత్సవములు కన్నుల పండువగా జరుగుతున్నాయి. దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు దేవాలయ వార్షికోత్సవ వేడుకలలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయ నకు ఘనంగా స్వాగతం పలికారు. నేడు మూడవ రోజైన ఆదివారం స్వామి వారి కల్యాణం, పూర్ణాహుతి, హోమం తదితర పూజా కార్యక్రమాలు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. భక్తులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### సామాజిక సమస్యలపై సమీక్ష ఏర్పాటు చేస్తాం



ఇబ్రహీంపట్నం, జూన్30, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఉన్న గ్రామాలలో జులై మొదటి వారం నుంచి జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలు వాటి పరిష్కార మార్గాలు అన్వేషించి జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల గాంధీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్కి, సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేస్తామని ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు తుమ్మలపాలెం ఎంపిటిసి సభ్యులు పోలిశెట్టి తేజ అన్నారు.

### శంభో లింగేశ్వర స్వామి వార్షిక వార్షికోత్సవం



నందిగామ, జూన్ 30, మేజర్ న్యూస్ : మండలంలోని గొల్లమూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయ 17వ వార్షిక మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి, ఆలయ కమిటీ చైర్మన్ చావా అర్జున్ రావు పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు రాజోలు సతీష్ శర్మ వేదమంత్రోచ్చారణ నడుమ గణపతి పూజ శంబులింగేశ్వర స్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకాలు, మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు ప్రత్యేక అలంకర ణలు బిల్వ పుష్ప విశేషఅర్చనలు పూజలు వేడక్తంగా జరిగాయి, గొల్లమూడి గ్రామం శివనామ సంకీర్తనతో మారు మోగింది. సాయంత్రం శ్రీ గంగా పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి దివ్య కళ్యాణం కన్నుల పండుగ జరిగింది, నందిగామ రథం బజార్ లో వేంచేసిన శ్రీ దాస్ ఆంజనేయస్వామి ఆలయ ఆరవపునఃప్రతిష్ఠా వార్షిక మహోత్సవాలు ఆదివారంఘనంగా ప్రారంభమయ్యాయి, ఆలయ అర్చక స్వాములు దీవి రత్న కృష్ణమాచార్యులు, దీవి ఆదోక్షదా చార్యుల ఆధ్వర్యంలో వైఖానస సాంప్రదాయ పద్ధతులు శ్రీ దాసాంజనేయ స్వామి వారికి సుకంద ద్రవ్యాలు పాలు,పండ్లు, తేనె లతో పంచామృత అభిషేకాలు విశేష అర్చనలు పూజలు జరిగాయి, భక్తులు చేహనుమాన్ చాలీసా పారాయణం స్వామి వారి నామస్మరణ తోమారుమోగాయి..ఆలయం వద్ద గల ముక్కోటి మహా మండపంలో శ్రీ సువర్చలా సమేత ఆంజనేయ స్వామి దివ్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు.

### నేడు కూటమి నేతల ఆధ్వర్యంలో ఆత్మీయ విందు

వత్సవాయి జూన్ 30 మేజర్ న్యూస్ : మండలంలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు విజ్ఞప్తి సోమవారం వత్సవాయి గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామంలో హరి గార్డెన్స్ లో ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్డీఏ పార్టీ కార్యకర్తలు అభిమానులు హాజరుకావలసిందిగా కూటమి నాయకులు కోరుచున్నారు.

### గుంటుపల్లికి విచ్చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా

ఘనంగా స్వాగతించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



ఇబ్రహీంపట్నం, జూన్30, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదివారం గుంటుపల్లి గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, పల్లా శ్రీనివాసరావు ని ఘనంగా స్వాగతించారు. గుంటుపల్లి లో తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లూరి సూరిబాబు నివాసంలో సమావేశమయ్యారు. ముందుగా విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారు చర్చించారు. పల్లా శ్రీనివాసరావు కి శాలువా కప్పి ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ అభ్యున్నతికి కృషిచేస్తామని వారు పేర్కొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఏపీఎల్ టోర్నీకి బీసీసీఐ అనుమతి రావటం ఏపీకి గర్వకారణం



విజయవాడ మేజర్ న్యూస్ : ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ -3 ప్రారంభ వేడుకల్లో ముఖ్యఅతిథి గా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), వైజాగ్ ఎంపి భరత్ తో కలిసి పాల్గొన్నారు. ఏపీఎల్ సీజన్-3 క్రికెట్ పోటీలుఆదివారం నగరంలోని పీఎంపాలెం ఏసీఏ-వీడీసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేడుకలు ప్రారంభానికి ముందు ఎంపి కేశినేని శివనాథ్ నిర్వాహకులతో కలిసి స్టేడియం అంతా తిరిగి పరిశీలించారు. ప్రారంభ వేడుకల అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ ను ఘనస్వాగతంతో వేదికపై ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఈ ఏపీఎల్ సీజన్ -3 ద్వారా ఎంతో మంది టాలెంట్ వున్న క్రికెటర్స్ వెలుగులోకి వస్తారన్నారు. ఈ ఏపీఎల్ టోర్నీ నిర్వహణకు బీసీసీఐ అనుమతి పొందిన మొదటి రాష్ట్రం ఆంధ్రా కావడం ఎంతో ఆనందంగా, గర్వంగా వుందున్నారు. ఈ ఏపీఎల్ లో పోటీపడే ప్రతి టీమ్ లో టాలెంట్ వున్న క్రికెటర్స్ వున్నారు. ట్రోఫీ గెలిచేందుకు అన్ని టీమ్స్ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షిస్తూ టీమ్ కెప్టెన్స్ కి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ టోర్నీలో పాల్గొంటున్న క్రికెటర్స్ అందరికీ అభినందనలు తెలిపారు.

### రిటైర్డ్ హెచ్ఎం సుమతి కుమారికి సన్మానం



చల్లపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నిమ్మగడ్డ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కైలా సుమతి కుమారి పదవీ విరమణ కార్య క్రమం ఆదివారం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో జరిగి న కార్యక్రమంలో ఎంఈవో- 2 పరిశె వెంకటేశ్వరరావు హెచ్ఎం సుమతికుమారి- చెరుకూరి రాఘవులు దంపతులకు పూలమాలవేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో పరిశె మాట్లాడుతూ గత 41 సంవత్సరాలుగా పలు ప్రాంతాల్లో పనిచేసిన సుమతికుమారి విద్యాబోధనలో ప్రత్యేక శ్రద్ధ. ఆయా పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. గ్రామస్థులు సుమతికుమారి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురిటిగడ్డ జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం కెబిఎన్ శర్మ, ఎస్ఎంసీ చైర్మన్ ప్రశాంతి, పాస్టర్ ఎస్ సంగీతరావు, ఉపాధ్యాయుడు చినకేశవరావుతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలను పరిష్కరించేదుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం ) ప్రతి సోమవారం ఉదయం 10 గంటల కు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో నిర్వహించనున్నారు. కావున ప్రజలందరూ తమ తమ ఫిర్యాదులను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో విన్నవించుకోవాల్సిందిగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.